Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

PRAJA TELEVISION
The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 25 | సంచిక : 151 | హైదరాబాద్ | గురువారం 5 జూన్ 2025 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

## ఇథనాల్ పరిశ్రమపై పెల్లుబికిన ఆగ్రహం

### ఏర్పాటును వ్యతిరేకిస్తూ కంపెనీ సామగ్రి ధ్వంసం, కంటెయినర్‌కు నిప్పు



**ప్రజాతీర్పు ప్రతినిధి, రాజోలి**

జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడ వద్ద ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. తొమ్మిది నెలలుగా సమీప 10 గ్రామాల ప్రజలు చేపడుతున్న ఆందోళన బుధవారం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కంపెనీ వారు ఏర్పాటు చేసుకున్న గుడారాలు, సామగ్రిని నిరసనకారులు ధ్వంసం చేశారు. గ్రామ శివారులో గాయత్రి కంపెనీ వారు ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి పనులు చేపట్టేందుకు 2024 అక్టోబరులో గుడారాలు ఏర్పాటు చేశారు. అప్పటి నుంచే గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తూ పరిశ్రమ ఏర్పాటు చేయవద్దంటూ ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు అందజేస్తున్నారు. ఈ ఏడాది జనవరి 23 నుంచి ఫిబ్రవరి 11 వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ హామీ మేరకు విరమించారు. ఆర్డీవో వద్ద జరిగిన చర్చల్లోనూ పరిశ్రమను వ్యతిరేకించారు. బుధవారం తిరిగి పనులు ప్రారంభించేందుకు సామగ్రితో సహా కూలీలు వచ్చారు. దీంతో గ్రామాల ప్రజలు రోడ్డుపై బైఠాయించారు. కంపెనీకి చెందిన వ్యక్తులు, రైతుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పనులు చేయబోమని చెప్పి, ఎలా చేస్తారంటూ ఆయా గ్రామాల రైతులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు.. ఇలా సుమారు వెయ్యి మందికి పైగా పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే మోహరించిన పోలీసు బలగాలు వారిని

- మిగతా 2వ పేజీలో



## నీళ్లిచ్చిన కేసీఆర్‌కు

# నోటీసులిస్తారా?

### ఆయనకు రక్షణ కవచంలా నిలుస్తాం

- కమిషన్ మీద నమ్మకం ఉంది
- దాన్ని వేసిన ప్రభుత్వంపైనే అనుమానం
- ఇందిరా పార్కు వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ కవిత

**ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్**

రాజకీయ దురుద్దేశంతోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. నీళ్లిచ్చిన కేసీఆర్‌కు నోటీసు ఇవ్వడం సిగ్గుచేటని... ఆయనకు తామంతా రక్షణ కవచంలా నిలుస్తామని పేర్కొన్నారు. 'కాళేశ్వరంపై ఏర్పాటైన జ్యుడిషియల్ కమిషన్ మీద మాకు నమ్మకం ఉంది... మా అనుమానమల్లా దాన్ని వేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపైనే' అని వ్యాఖ్యానించారు. కమిషన్.. కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసినందుకు నిరసనగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ధర్నా జరిగింది. కవిత మాట్లాడారు. "గతంలో ప్రాణహిత ప్రాజెక్టు ద్వారా 16 టీఎంసీలే తెలంగాణకు వచ్చేటట్లు ప్రణాళిక రూపొం దిస్తే.. దాని స్థానంలో 141 టీఎంసీల నిల్వతోపాటు 15 రిజర్వాయర్లు కట్టడానికి కేసీఆర్ కృషి చేశారు. దాంతో ఆయనకు పేరొస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష కట్టింది. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుకు అయిన ఖర్చు రూ.80 వేల కోట్లు అయితే రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందంటారా? కాళేశ్వరానికి మరమ్మతులు చేపట్టి 20 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వొచ్చు కదా! రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టాక రైతులకు నీళ్లివ్వకుండా పంటలను ఎండబెడుతోంది. ఏపీ సీఎం చంద్రబాబు 200 టీఎంసీల నీళ్లను బనకచర్లకు తరలించుకుపోతుంటే... ఆయనకు తెలంగాణ ప్రభుత్వం ఎందుకు లేఖ రాయలేదు? ఎపెక్స్ కౌన్సిల్

- మిగతా 2వ పేజీలో



## రాష్ట్రంలో ఎక్కడా మార్పు కనిపించడం లేదు

### ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా.. ఆ పార్టీ నేతలు తెస్తామన్న మార్పు ఎక్కడా కనిపించడం లేదని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "ఈ ఏడాదిన్నర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎలా అమలుచేయాలనే దానికంటే.. ఎలా అమలుచేయకూడదో అన్న అంశంపైనే లోతైన కసరత్తు చేసింది. రైతుభరోసా కింద రైతులకు ఇంకా పూర్తిస్థాయిలో నగదు జమ చేయలేదు. 65 శాతం రైతులకే రుణమాఫీ అయింది. మిగిలిన వారికి మొండిచెయ్యి చూపారు. రైతు కూలీలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? పట్టణ, గ్రామీణ ప్రాంతాల వారీగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక, నిధుల విడుదలపై ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో స్పష్టత ఇవ్వాలి" అని మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు.



## హ్యుందాయ్ భారీ పెట్టుబడి

### రాష్ట్రంలో 675 ఎకరాల్లో రూ.8,528 కోట్లతో ప్రాజెక్టు

సుమారు 4,200 మంది స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు

ఈ నెలలోనే రాష్ట్రానికి కంపెనీ ప్రతినిధుల రాక

2

## కాంగ్రెస్ నేతలపై మీనాక్షి ఆగ్రహం



### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్

**ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్**

గ్రామ, మండల, బ్లాక్, అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా అధ్యక్షుల నియామకాలకు సంబంధించిన సమావేశాల నిర్వహణలో నిర్లక్ష్యం చూపిన నేతలపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 30లోగా గ్రామ, మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకాలు పూర్తిచేయాలని ఆమె అన్ని జిల్లాల నేతలను ఆదేశించారు. ఇందుకోసం ప్రతి జిల్లాకు ఇద్దరు చొప్పున నేతలను పరిశీలకులుగా కాంగ్రెస్ పార్టీ గతంలో నియమించింది. జిల్లాల వారీగా వారితో బుధవారం గాంధీ భవన్‌లో మీనాక్షి ముఖాముఖి మాట్లాడారు. కొన్ని ప్రాంతాల్లో నియామకాల కోసం అసలు సమావేశాలే నిర్వహించలేదని తెలియడంతో ఆమె కారణాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న పార్టీ నేతలు, కొందరు ఎమ్మెల్యేలు, జిల్లాల నేతలు సహకరించనందునే సమావేశాలు పూర్తిచేయలేకపోయినట్లు పరిశీలకులు ఆమెకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. సీనియర్

- మిగతా 2వ పేజీలో



## కోడెలను రక్షించలేని దుస్థితిలో సర్కారు

### మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపాటు

**ప్రజాతీర్పు ప్రతినిధి, నర్సాపూర్**

వేములవాడలో వారం రోజుల్లో 26 కోడెలు మృతి చెందాయని, వాటిని రక్షించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, ఇది తెలంగాణకు అరిష్టమని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తంచేశారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... "కోడెలకు గడ్డి వేయడానికి కూడా ప్రభుత్వం వద్ద డబ్బులు లేవా? రాష్ట్ర ప్రభుత్వానికి చేతకాకుంటే వాటి రక్షణ బాధ్యతను భారాస తీసుకుంటుంది. ఎర్రగడ్డ మానసిక రోగుల ఆసుపత్రిలో కలుషితాహారం వల్ల 92 మంది రోగులు

- మిగతా 2వ పేజీలో



## ఇక ఎక్కువ కాలం పెండింగ్‌లో పెట్టం

### ఉద్యోగ సంఘాల ఐకాస సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### పదవీ విరమణ వయసు పెంచొద్దన్న సంఘాల నేతలు

**ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్**

'కొన్నేళ్లుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్నీ ఒకేసారి చేయలేకపోయాం. ఇక ఎక్కువ కాలం పెండింగ్‌లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలన్నదే ప్రభుత్వ ఆలోచన' అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. గురువారం మంత్రివర్గ సమావేశం జరగనున్న నేపథ్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై నియమించిన మంత్రివర్గ ఉపసంఘం ఛైర్మన్ భట్టి, సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులు సచివాలయంలో బుధవారం ఉద్యోగ సంఘాల ఐకాస నేతలతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ అధికారుల కమిటీ నివేదికను గురువారం జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తామన్నారు. ఉద్యోగుల డిమాండ్లన్నీ పరిష్కరించాలన్న తపనతో ప్రజాప్రభుత్వం ఉందని తెలిపారు. వనరులు సమకూర్చుకొని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకు పోతున్నామని, అదే సమయంలో ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా ఉద్యోగ ఐకాస ఛైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు 57 సమస్యలను వివరించారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసు 61 నుంచి 62కు పెంచాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, వయసు పెంచొద్దని వారితోపాటు పలువురు నేతలు కోరారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ సమస్య పరిష్కరించాలని, 33 జిల్లాలకు డీఈఓ పోస్టులు మంజూరు

- మిగతా 2వ పేజీలో

# కాంగ్రెస్ నేతలపై మీనాక్షి ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)



నేతలు కొందరు తమను పట్టించుకోవడం లేదని ఆమెకు చెప్పారు. దీంతో అప్పటికప్పుడే ఆమె కొందరు నేతలకు అక్కడి నుంచే ఫోన్ చేసి మండిపడినట్లు తెలుస్తోంది. పార్టీ కార్యక్రమాల పట్ల ఎందుకు నిర్లక్ష్యం చూపుతున్నారని ఆమె ప్రశ్నించినట్లు సమాచారం. ఏ ప్రాంతంలో ఎవరు సహకరించకున్నా నేరుగా తనకు సమాచారం ఇవ్వాలని ఆమె పార్టీ పరిశీలకులకు సూచించారు. ఇకనుంచి ఎంపీటీసీల స్థాయిలో కూడా పార్టీ సమావేశాలు నిర్వహించాలని మీనాక్షి ఆదేశించారు. మరికొందరు నేతలకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కేంద్రంలో భాజపా సర్కార్ రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నందున రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ చేపట్టిన జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని మీనాక్షి సూచించారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు పార్టీ గతంలో నియమించిన సమన్వయకర్తలు, పరిశీలకులతో బుధవారం గాంధీభవన్‌లో ఆమె ప్రత్యేకంగా సమావేశమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి దిశానిర్దేశం చేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన ఈ సమీక్ష జరిగింది. రాష్ట్రంలో ఈ కార్యక్రమాల నిర్వహణకు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి లోక్‌సభ నియోజకవర్గాల నేతలతో...

గురువారం నుంచి లోక్‌సభ నియోజకవర్గాలవారీగా కాంగ్రెస్ ముఖ్య నేతలతో సమీక్ష నిర్వహించనున్నట్లు మీనాక్షి తెలిపారు. ఒక్కో నియోజకవర్గం పరిధిలోని ముఖ్యనేతలంతా రావాలని సమాచారం పంపారు. గురువారం మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వరంగల్‌బీ శుక్రవారం భువనగిరి, నల్గొండ, కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గాల నేతలతో సమావేశంకానున్నారు.

### భారాసలో గొడవలు.. రాజకీయ డ్రామా: పొన్నం

హైదరాబాద్, న్యూస్‌టుడే: భారాసలో గొడవలు రాజకీయ డ్రామా అని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఎమ్మెల్సీ కవిత రాజకీయ ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని, వార్తల్లో ఉండటం కోసమే ఆమె కేసీఆర్‌కు లేఖ రాశారని విమర్శించారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన పొన్నం మీడియాతో మాట్లాడారు. కేటీఆర్, కవితల పంచాయితీ కాంగ్రెస్‌కు అవసరం లేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే శాపనార్థాలు పెట్టడం భారాస నేతలకు పరిపాటిగా మారిందన్నారు. ముఖాముఖి కార్యక్రమం తీరును కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లు కొద్దిసేపు పరిశీలించారు.




## హ్యుందాయ్ భారీ పెట్టుబడి

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

దక్షిణ కొరియా ఆటోమోటివ్ దిగ్గజం 'హ్యుందాయ్ మోటార్ కంపెనీ'.. దాని భారతీయ విభాగమైన 'హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్(హెచ్‌ఎంఐఈ) ప్రైవేట్ లిమిటెడ్' ద్వారా తెలంగాణలో కార్ల మెగా టెస్ట్ సెంటర్‌ను స్థాపించనుంది. ఇందులో ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతోపాటు.. అత్యాధునిక కార్ల తయారీ సౌకర్యం(విద్యుత్ వాహనాలు సహా) ఉంటుంది. జహీరాబాద్‌లోని నిమ్జ్‌లో 675 ఎకరాల్లో సుమారు రూ.8,528 కోట్ల భారీ పెట్టుబడులు పెట్టనుంది. ఇక్కడ తొలుత 'గ్లోబల్ ఇన్నోవేషన్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్(ఆర్ అండ్ డీ) సెంటర్'ను మాత్రమే స్థాపించాలని హ్యుందాయ్ మోటార్స్ భావించినా.. తాజాగా నిమ్జ్‌లో టెస్టింగ్ కార్ల తయారీ పరిశ్రమను కూడా ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. దీని ద్వారా సుమారు 4,200 మంది స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. కంపెనీ ప్రతినిధులు ఈనెలలోనే రాష్ట్రానికి రానున్నట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. ఆ సందర్భంగానే ప్రభుత్వంతో కలిసి తమ కంపెనీ తెలంగాణలో ప్రారంభించనున్న ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించనున్నట్లు తెలుస్తోంది. అలాగే హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న ఇంజినీరింగ్ కేంద్రం పునరుద్ధరణ, ఆధునికీకరణ, విస్తరణ ద్వారా హెచ్‌ఎంఐఈ.. భారత్ సహా ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మరింత మందికి ఉపాధిని కల్పించనుంది.

### ముఖ్యమంత్రి చొరవతో..

రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహా ఉన్నతాధికారుల బృందం గత ఏడాది ఆగస్టులో దక్షిణ కొరియాలో పర్యటించింది. ఆ సందర్భంగా సియోల్‌లో హ్యుందాయ్ మోటార్ కంపెనీ అధికారులతో సమావేశమయ్యారు. గతంలోనే నిమ్జ్‌లో సుమారు రూ.3వేల కోట్ల పెట్టుబడులకు హ్యుందాయ్ ముందుకు రాగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో మరో రూ.5,528 కోట్ల పెట్టుబడులను పెట్టడానికి ఆ సంస్థ ప్రతినిధులు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్ర పెట్టుబడుల ప్రచార మంత్రివర్గ ఉపసంఘం ఇటీవల సమావేశమై.. కంపెనీ స్థాపనకు అనుకూలంగా పచ్చజెండా ఊపింది. ఈ పరిశ్రమలో ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్, పైలట్ టెస్ట్ ట్రాక్, ప్రొటోటైపింగ్ సిస్టమ్‌లు ఉంటాయి.

## ఇథనాల్ పరిశ్రమపై పెల్లుబికిన ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

అడ్డుకున్నాయి. అయినప్పటికీ కొందరు వెళ్లేందుకు ప్రయత్నించడంతో తోపులాట చోటుచేసుకుంది. మరియమ్మ అనే మహిళ తలకు గాయమైంది. ఆగ్రహించిన ప్రజలు పరిశ్రమ ఏర్పాటు ప్రాంతానికి పరుగులు పెట్టి, సామగ్రి ధ్వంసం చేశారు. వారు వేసుకున్న రెండు గుడారాలు కూల్చేశారు. తరువాత కంటెయినర్‌తో సహా గుడారాలకు నిప్పుపెట్టారు. రెండు జేసీబీ, రెండు కార్లు, టిప్పర్ అద్దాలను ధ్వంసం చేశారు. అక్కడ పనులు చేసేందుకు వచ్చిన కూలీలను రాళ్లతో తరిమారు. డీఎస్పీ మొగులయ్య ఆధ్వర్యంలో పోలీసులు శ్రమించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. సంఘటనకు బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం చర్యలుంటాయని డీఎస్పీ తెలిపారు.

### బౌన్సర్లతో కొట్టించారు: ఎమ్మెల్యే విజయుడు

ప్రజలు, రైతులు ఆందోళన చేస్తే పరిశ్రమకు చెందిన ప్రైవేటు బౌన్సర్లు, పోలీసులు వారిని కొట్టి ఠాణాలకు తరలించడం సబబు కాదని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. రైతుల ఆందోళన నేపథ్యంలో రాజోలి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 46 మందిని మానవపాడు ఠాణాకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఠాణాకు చేరుకున్నారు. బాధితుల నుంచి వివరాలను తెలుసుకున్నారు. బౌన్సర్లు కొట్టడంతో పలువురు రైతులు గాయాలపాలయ్యారన్నారు.

## కోడెలను రక్షించలేని దుస్థితిలో సర్కారు

(మొదటి పేజీ తరువాయి)

అనారోగ్యం పాలైతే ఈ ప్రభుత్వానికి పట్టడం లేదు. ప్రతిపక్షాలపై కక్షగట్టడం... కేసీఆర్, కేటీఆర్, నాపై, మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై కేసులు పెట్టాలనే ధ్యాస తప్పితే వారికి మరోపని లేదు. గురువారం జరిగే మంత్రివర్గ సమావేశంలోనైనా రైతుబంధు డబ్బుల విడుదలపై నిర్ణయం తీసుకోవాలి. రైతులు వరి కుప్పలపై పడి చనిపోతే బాధిత కుటుంబాలను సీఎం, మంత్రులు పరామర్శించకపోవడం సరికాదు. రైతుబీమా ప్రీమియం చెల్లించకపోవడంతో చనిపోయిన రైతు కుటుంబాలకు బీమా డబ్బులు రావడం లేదు. విద్యార్థులందరికీ బోధనా రుసుములు వెంటనే విడుదల చేయాలి. ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం ఇచ్చేందుకు హడ్కో నుంచి రూ.3 వేల కోట్లను అప్పుగా తెచ్చారు. ఆ డబ్బులను బాధితులకు కాకుండా బడా కాంట్రాక్టర్లకు కట్టబెట్టారు. మరోవైపు పరిహారం కోసం అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతు కుటుంబాల వారు అలసిపోయి... తీవ్ర నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇటీవల మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొత్తపేటకు చెందిన రైతు శేఖర్ ఆత్మాహత్యాయత్నం చేయడం ఇందుకు ఉదాహరణ" అని హరీశ్‌రావు మండిపడ్డారు.

## నీళ్లిచ్చిన కేసీఆర్‌కు నోటీసులిస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

మీటింగ్ ఎందుకు పెట్టలేదు? గోదావరి-పెన్నా అనుసంధానం పేరిట నీళ్ల తరలింపును అడ్డుకోవాలి. గోదావరి-బనకచర్లను నిలువరించడంతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చే బాధ్యతను భాజపా నేత ఈటల రాజేందర్ తీసుకోవాలి. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం పనుల్లో 8 మంది చనిపోతే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు జవాబు ఇవ్వలేదు" అని ఆమె ప్రశ్నించారు. దాదాపు మూడున్నర గంటలసేపు ధర్నా కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా కార్యకర్తలు నినాదాలు చేశారు. నాయకులు నరహరి, వంగపల్లి శ్రీనివాస్, నరేష్, విజయేంద్ర, హరి, శ్రీను, ప్రశాంత్, శివరెడ్డి, యాదగిరి, నవీన్, మాధవి, అర్చన, జాగృతి యూత్ విభాగం అధ్యక్షుడు సంపత్‌గౌడ్, వివిధ నియోజకవర్గాల జాగృతి ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.





## అంధకారంలో అశోక్ నగర్
## నెలలు గడిచిన వెలుగని సోలార్ లైట్లు

నర్సంపేట. ఖానాపురం మండలం జూన్ 4 (ప్రజా తీర్పు)

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అశోక్ నగర్ లో కనుమరుగైన సోలార్ లైట్లు వీధి దీపాలు గ్రామం మెయిన్ చౌరస్తా నూతన బొడ్రాయి సమీపంలోని సోలార్ లైట్లు గత సంవత్సరం నుండి వెలగకపోవడం వలన ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి, కరెంటు లేని సమయంలో కూడలిలో ఎంతో ఉపయోగకరంగా వెళ్తురునిచ్చే సోలార్ లైట్లని వెలుగక పోవడంతో అశోక్ నగర్ గ్రామ అధికారులకు ఎన్నోసార్లు దృష్టికి తీసుకు వెళ్లిన పట్టించుకున్న పాపాన పోలేదు ఇకనైనా ప్రమాదాలు జరగకముందే పై అధికారులు స్పందించి ఈ సోలార్ లైట్లు వీధి దీపాలను వెలిగించి మా గ్రామాన్ని అంధకారం నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు



## గో సంరక్షణ చట్టం అమలుపై హైకోర్టు నోటీసులు

రాష్ట్రంలో గోవధ, జంతు సంరక్షణ చట్టం అమలుపై వివరణ కోరుతూ హైకోర్టు బుధవారం ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ గోసంరక్షణ చట్టాన్ని అమలు చేయకపోవడాన్ని సవాలు చేస్తూ దిల్లీలోని వరల్డ్ హిందూ ఫెడరేషన్ ఇండియా తరఫున దాని జాతీయ అధ్యక్షుడు ఆషూ మోంగియా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.శరత్ బుధవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ..గో సంరక్షణ చట్టం అమలుకు చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు మూడు వినతి పత్రాలు సమర్పించామని, వాటిపై చర్య తీసుకోకపోవడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమన్నారు. గతంలో హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయడంలేదన్నారు. అదనపు అడ్వొకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ..హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేస్తున్నామని, పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయడానికి గడువు కావాలని కోరడంతో న్యాయమూర్తి అనుమతిస్తూ విచారణను ఈనెల 18కి వాయిదా వేశారు.

### నేడు వీహెచ్‌పీ ఆందోళనలు

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం హిందూ వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) పేర్కొంది. విచ్చలవిడిగా గోవులను హత్య చేసేందుకు తరలిస్తున్నా.. ప్రభుత్వం స్పందించకపోవడం, గోసంరక్షణ చట్టం అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ అన్ని జిల్లా కేంద్రాల్లో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపింది. అనంతరం కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నరసింహమూర్తి, ప్రచార ప్రముఖ్ బాలస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇక ఎక్కువ కాలం పెండింగ్‌లో పెట్టం



(మొదటి పేజీ తరువాయి)

చేయాలని పీఆర్‌టీయూ టీఎస్ ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి కోరారు. 317 జీఓ సమస్యను పరిష్కరించాలని టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేశ్ విన్నవించారు. సమావేశంలో ఐఏఎస్ అధికారుల కమిటీ ఛైర్మన్ నవీన్ మిత్తల్, సభ్యులు లోకేశ్‌కుమార్, కృష్ణ భాస్కర్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, జీఏడీ ముఖ్య కార్యదర్శి మహేష్ దత్ ఎక్కాతోపాటు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు ముజీబ్, శ్యామ్, లచ్చిరెడ్డి, సదానందంగౌడ్, చావ రవి, మధుసూదన్‌రెడ్డి, జగదీశ్, హనుమంతురావు, సైదులు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు. ఈసారి సమావేశంలో రెండు జేఏసీలు ఒకే ఐకాసగా పాల్గొనడం విశేషం.

### డీఏలు, పెండింగ్ బిల్లులే కీలకం

కరవు భత్యం(డీఏ), పెండింగు బిల్లుల చెల్లింపులపై గురువారం జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు వెలువడతాయని ప్రభుత్వ ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారుల కమిటీ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడకుండా కొన్నింటిని పరిష్కరించవచ్చని ఈ కమిటీ సిఫార్సు చేసింది. వీటితోపాటు ఐదు డీఏ చెల్లింపులు పెండింగులో ఉన్నందున ఒకటి లేదా రెండు అయినా వెంటనే విడుదల చేస్తే ఎంత భారం పడుతుందనే కోణంలో రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఒక డీఏ చెల్లించాలన్నా ఏడాదికి రూ.200 కోట్ల ఆర్థికభారం పడుతుందని తెలుస్తోంది. ఇవికాకుండా వైద్యఖర్చులు, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తదితర అనేక రకాల బిల్లులు పెండింగులో ఉన్నందున వాటిని వెంటనే విడుదల చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. వీటిపైనా ప్రభుత్వం ఆరా తీసినట్లు తెలుస్తోంది. పెండింగు బిల్లులన్నీ చెల్లించాలంటే రూ.10 వేల కోట్లు విడుదల చేయాల్సి ఉంటుందని ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. పలు ప్రభుత్వ



శాఖల్లో ఉద్యోగులకు పదోన్నతులు వెంటనే ఇవ్వకుండా తీవ్రజాప్యం చేస్తున్నారని కూడా ఉన్నతాధికారుల కమిటీ అధ్యయనంలో తేలింది. దీనిపైనా సర్కారు వివరాలు సేకరిస్తోంది.



# త్రివిధ దళాలకు రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకాలు

### 92 మందికిపైగా విశిష్ఠ సేవా మెడల్స్ ప్రదానం

త్రివిధ దళాలకు ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించిన రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకాలను ప్రదానం చేశారు. రక్షణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 30 మంది అధికారులకు పరమ విశిష్ఠ సేవా మెడల్స్, ఐదుగురికి ఉత్తమ యుద్ధ సేవా మెడల్స్, 57 మందికి అతి విశిష్ఠ సేవా మెడల్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు. పరమ విశిష్ఠ సేవా పతకం, నౌ సేనా మెడల్ పొందిన వారిలో ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలికి చెందిన వైస్ అడ్మిరల్ శ్రీనివాస్ వెన్నం ఉన్నారు. 38 ఏండ్లుగా వివిధ హోదాల్లో నౌకాదళంలో సేవలందిస్తూ వైస్ అడ్మిరల్ స్థాయికి చేరుకున్నారు.




# రాజస్థాన్‌లో నకిలీ ఎరువుల రాకెట్ 30 ఫ్యాకర్టీలపై దాడులు

నకిలీ ఎరువులు, నాణ్యత లేని విత్తనాలను తయారు చేస్తున్న 30 పరిశ్రమలపై రాజస్థాన్ ప్రభుత్వం దాడులు చేసింది. జైపూర్, కిషన్‌గఢ్, శ్రీ గంగా నగర్ తదితర పారిశ్రామిక ప్రాంతాల్లో ఇటీవల ఈ సోదాలు కొనసాగాయి. పాలరాయి వ్యర్థాలు, రాతి తునకలు(స్టోన్ డస్ట్), రంగులను వాడి తయారు చేసిన నకిలీ ఎరువులను మార్కెట్లోని కొన్ని రకాల బ్రాండ్ల పేరుతో అమ్ముతున్నట్టు వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారు. ఇఫ్కో లేబుల్ కలిగిన ఈ నకిలీ ఎరువులను నిత్యం రెండు లక్షలకు పైగా సంచుల చొప్పున రాజస్థాన్‌తో పాటు హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లోని వేలాది మంది రైతులకు విక్రయిస్తున్నట్టు తేలింది. ఈ నకిలీ ఎరువుల దందాకు కొందరు పర్యవేక్షక అధికారులు సహకరించారని, వారి నిర్లక్ష్యం వల్లే ఈ నకిలీ ఎరువుల అమ్మకాలు యథేచ్ఛగా సాగాయని దర్యాప్తు అధికారులు తెలిపారు.



# వాక్ స్వేచ్ఛ.. సైన్యాన్ని కించపరిచేందుకు కాదు

### రాహుల్‌పై హైకోర్టు ఆగ్రహం

భారత్ జోడో యాత్ర సందర్భంగా భారతీయ సైనికులపై చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై అలహాబాద్ హైకోర్టు బుధవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 2022లో భారత్ జోడో యాత్ర సందర్భంగా భారతీయ సైనాన్ని అప్రతిష్ట పాల్జేసే విధమైన వ్యాఖ్యలపై లక్నో కోర్టు జారీచేసిన సమన్లను సవాలు చేస్తూ రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరించిన అలహాబాద్ హైకోర్టు ఆయనను మందలించింది. రాజ్యాంగంలోని 19(1)(ఎ) అధికరణ భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని కల్పిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదని, అయితే దీనికీ కొన్ని సహేతుకమైన పరిమితులు ఉంటాయని, భారతీయ సైన్యాన్ని అప్రతిష్ట పాల్జేసే విధంగా వ్యాఖ్యలు చేయడం కూడా ఈ పరిమితుల పరిధిలోనే ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది.

# బంగ్లాదేశ్ జాతిపితగా ముజిబుర్ పేరు తొలగింపు



బంగ్లాదేశ్‌లోని మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశ జాతిపితగా బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ పేరును తొలగించింది. ఈ మేరకు ఆ దేశ లా అండ్ జస్టిస్ పార్లమెంటరీ సంబంధాల మంత్రిత్వ శాఖ మంగళవారం రాత్రి ఆర్డినెన్స్ జారీచేసింది. స్వాతంత్ర్య సమరయోధుడు.. పదానికి కొత్త నిర్వచనం ఇస్తూ, ఓ చట్టాన్ని యూనస్ ప్రభుత్వం సవరించిందని, జాతిపిత అన్న బిరుదును షేక్ ముజిబుర్ రెహమాన్‌కు తొలగించినట్టు 'ఢాకా ట్రిబ్యూన్' వార్తా కథనం పేర్కొన్నది. మాజీ ప్రధాని షేక్ హసీనా తండ్రి ముజిబుర్ రెహమాన్ చిత్రపటాన్ని కరెన్సీ నోట్ల నుంచి తొలగించిన కొద్ది రోజుల్లోనే యూనస్ ప్రభుత్వం ఈ చర్యను చేపట్టింది. 'బంగ్లాదేశ్ విముక్తి యుద్ధానికి యూనస్ ప్రభుత్వం కొత్త నిర్వచనం తీసుకొచ్చింది. బంగబంధు స్వాతంత్ర్య పిలుపు మేరకు యుద్ధం జరిగిందని, బంగ్లాదేశ్ విమోచనం పొందిందని ఇంతకుముందున్న చట్టం పేర్కొన్నది' అని అంటూ 'ద డెయిలీ స్టార్' న్యూస్ పేపర్ పేర్కొన్నది.

# జూలై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

- ఆగస్టు 12 వరకు కొనసాగనున్న సెషన్
- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడి



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జూలై 21 నుంచి ఆగస్టు 12 వరకు జరగనున్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు బుధవారం తెలిపారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను సిఫార్సు చేసిందని విలేకరులకు రిజిజు తెలిపారు. సమావేశాలను నిర్వహించవలసిందిగా కోరుతూ రాష్ట్రపతికి ఈ సిఫార్సును పంపుతామని ఆయన చెప్పారు. ఆపరేషన్ సిందూర్ గురించి చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్న నేపథ్యంలో ఈ ప్రకటన రావడం గమనార్హం. ప్రతి సమావేశం తమకు ప్రత్యేక సమావేశమని విలేకరుల ప్రశ్నకు రిజిజు జవాబిచ్చారు. వర్షాకాల సమావేశాలలో అన్ని ముఖ్యమైన అంశాలను చర్చించవచ్చని ఆయన అన్నారు. సమావేశాలలో చర్చించాల్సిన అంశాలను ఉభయ సభలకు చెందిన బిజినెస్ అడ్వయిజరీ కమిటీలు నిర్ణయిస్తాయని ఆయన తెలిపారు.

# తత్కాల్ బుకింగ్ సిస్టమ్ ఓ స్కామ్!

- వెబ్‌సైట్‌లో టికెట్ బుకింగ్ కోసం తీవ్ర ఇబ్బందులు
- మూడు నిమిషాల్లో టికెట్లు ఎలా అయిపోతున్నాయి?
- కేంద్రం దర్యాప్తు చేయాలని ప్రయాణికుల డిమాండ్




తత్కాల్ టికెట్ల బుకింగ్ వ్యవస్థ పెద్ద కుంభకోణంగా మారిందని ఐఆర్‌సీటీసీపై ప్రయాణికుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వెబ్‌సైట్‌లో మూడు నిమిషాల్లోనే బుకింగ్ అయిపోతున్నాయని చెప్తున్నారు. ఏజెంట్లు అక్రమ మార్గాల్లో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా వెబ్‌సైట్‌ను హైజాక్ చేసి, గంపగుత్తగా టికెట్లు బుక్ చేస్తున్నారని, వాటిని బ్లాక్‌లో అమ్ముతున్నారని పేర్కొంటున్నారు. ఐఆర్‌సీటీసీలో టికెట్లు బుక్ కాకపోవడంతో మధ్యవర్తుల నుంచి టికెట్లు కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతున్నదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో ఐఆర్‌సీటీసీలోని అవినీతి అధికారుల హస్తం ఉందని వివిధ సామాజిక మాధ్యమ వేదికలపై పోస్టుల ద్వారా ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా తమ అనుభవాలను పేర్కొంటున్నారు. ఉదయం 10 గంటలకు తత్కాల్ టికెట్ బుకింగ్ ఓపెన్ అవుతున్నదని, అప్పుడు సీట్లు ఖాళీగా ఉన్నట్టు చూపిస్తుందని, వెంటనే మూడు నిమిషాలపాటు సైట్ హ్యాంగ్ అవుతున్నదని చెప్తున్నారు. ఆ తర్వాత 10:03 నిమిషాలకు టికెట్లు మొత్తం బుక్ అయిపోయినట్టు చూపిస్తుందని, అప్పుడు ఏమీ జరగనట్టే సైట్ యథావిధిగా పని చేస్తున్నదని వివరిస్తున్నారు. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ డిజైన్ కూడా చాలా దారుణంగా ఉందని, హైస్పీడ్ వైఫై ఉపయోగిస్తున్నా సింగిల్ టికెట్ బుక్ చేయడం యూపీఎస్సీ పరీక్ష రాసినంత కష్టంగా ఉందని కొందరు వ్యంగ్యంగా పోస్టులు పెడుతున్నారు. తీవ్ర విమర్శల నేపథ్యంలో 2.5 కోట్ల అనుమానాస్పద బోగస్ యూజర్ ఐడీలను ఐఆర్‌సీటీసీ తొలగించినట్టు తెలుస్తున్నది. ఇదంతా పెద్ద కుంభకోణమని, సమగ్ర దర్యాప్తు జరిపించాలని ప్రయాణికులు చెప్తున్నారు. కేంద్ర ప్రభుత్వం, రైల్వేశాఖ స్పందించకపోవడం అనుమానాలకు బలం చేకూర్చుతున్నదని మండిపడుతున్నారు.



# అణు ఒప్పందంపై అమెరికా తొలి ప్రతిపాదన.. విమర్శించిన ఇరాన్

ఇరాన్ తో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఒమన్ రాజధాని మస్కట్ లో జరిగిన పరోక్ష సమావేశంలో చర్చలు కొనసాగించాలని రెండు దేశాలు నిర్ణయించుకున్నాయి. దాంతో ఈ విషయంలో తొలి అడుగు పడింది. అయితే అణుఒప్పందానికి సంబంధించి అమెరికా నుంచి వచ్చిన తొలి ప్రతిపాదనపై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ విమర్శలు చేశారు. యూఎస్ ప్రతిపాదన తమ చర్యలకు పూర్తి వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించారు. దేశంలో 100 న్యూక్లియర్ పవర్‌ప్లాంట్లు ఉన్నా దేశం సుసంపన్నం కాకుంటే అవి ఉపయోగపడవని, మళ్లీ నిధుల కోసం అమెరికా ముందు చేయిచాచాల్సి వస్తుందని అన్నారు. అయితే అమెరికాతో అణు ఒప్పందాన్ని పూర్తిగా తిరస్కరిస్తున్నట్లు మాత్రం ఖమేనీ పేర్కొనలేదు. అణు ఒప్పందంపై చర్చలు జరుగుతున్నప్పటికీ యూఎస్ ప్రతిపాదన గురించి మాత్రం ఎలాంటి సమాచారం బయటకు రాలేదు. అయితే ఆక్సియోస్ అనే వార్తా వెబ్‌సైట్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇరాన్ తన చుట్టు పక్కల దేశాలతో కలిసి యురేనియం శుద్ధి కోసం ఒక కన్సార్టియంను ఏర్పాటు చేయాలని అమెరికా ప్రతిపాదించింది. కానీ దీనివల్ల టెహ్రాన్‌కు ఎంత నష్టం వాటిల్లుతుందనే విషయం తెలియాల్సి ఉంది. అయితే ఇరుదేశాల మధ్య ఒప్పందం విఫలమైతే ఇప్పటికే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఇరాన్ ఆర్థికవ్యవస్థ మరింత పతనమయ్యే అవకాశం ఉంది. మరోవైపు మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేసుకోకుండా నిలువరించేందుకు కొద్దికాలంగా అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే మరోసారి అణుఒప్పందం కుదుర్చుకోవడానికి ట్రంప్ సంసిద్ధత వ్యక్తంచేశారు.


# డొనాల్డ్ ట్రంప్ మనవరాలి కోసమే ఆ పని చేశా.. పోలీసుల విచారణలో యువకుడి వెల్లడి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నివాసమైన 'మార్ ఎ లాగో' గోడ దూకేందుకు యత్నించిన యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా.. అతడు వారిని షాక్ గురిచేసే సమాధానం చెప్పాడు. తాను డొనాల్డ్ ట్రంప్ మనవరాలు కై ట్రంప్ ను పెళ్లి చేసుకోవాలనుకుంటున్నానని, అందుకే గోడ దూకే ప్రయత్నం చేశానని తెలిపాడు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంథోనీ థామస్ అనే 23 ఏళ్ల వ్యక్తి మంగళవారం ట్రంప్ ఇంటి గోడ దూకేందుకు యత్నించాడు. అది గమనించిన సెక్యూరిటీ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఎందుకు గోడ దూకే ప్రయత్నం చేశావని వారు ప్రశ్నించగా.. అతడు షాకింగ్ సమాధానం ఇచ్చాడు. తాను ట్రంప్‌నకు ఒక శుభవార్త చెప్పడానికి వెళ్లానని, ఆయన మనవరాలు కై ట్రంప్‌ను పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నానని థామస్ తెలిపాడు. కాగా థామస్ ట్రంప్ ఇంటి గోడ దూకడం ఇది రెండోసారని అధికారుల విచారణలో తేలింది. గత ఏడాది డిసెంబర్‌లోనూ ఇలాంటి ఘటనే చోటుచేసుకున్నట్లు ఆయన తెలిపారు.

# రిటైర్డ్ జడ్జీలు ప్రభుత్వ పదవులు చేపట్టరాదు

- ఎన్నికల్లో పోటీ చేయడం కూడా అనైతికతే అవుతుంది
- జడ్జీల అవినీతితో న్యాయ వ్యవస్థపై ప్రజా విశ్వాసం సన్నగిల్లుతుంది
- సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ సంచలన వ్యాఖ్యలు



న్యాయ వ్యవస్థలో అవినీతి, దుష్ప్రవర్తనకు సంబంధించిన ఉదంతాలు ప్రజా విశ్వాసంపై ప్రతికూల ప్రభావాన్ని కల్పించి మొత్తంగా న్యాయ వ్యవస్థ నిజాయితీపైన నమ్మకాన్ని దిగజారుస్తాయని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయపడ్డారు. న్యాయ వ్యవస్థ చట్టబద్ధత, ప్రజా విశ్వాసం కాపాడుకోవడం అనే అంశంపై బ్రిటన్ సుప్రీంకోర్టులో జరిగిన రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్‌లో జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రసంగించారు. పదవీ విరమణ చేసిన తర్వాత న్యాయమూర్తులు కొత్త బాధ్యతలు చేపట్టడం గురించి మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన వెంటనే ప్రభుత్వం నుంచి మరో నియామకాన్ని న్యాయమూర్తి చేపట్టడం లేదా ఎన్నికల్లో పోటీ చేసేందుకు న్యాయమూర్తి పదవికి రాజీనామా చేయడం నైతిక విలువలకు సంబంధించిన ప్రశ్నలను లేవనెత్తుతుందని, ప్రజల నుంచి శీల పరీక్షను ఎదుర్కోవలసి వస్తుందని సీజేఐ గవాయ్ తెలిపారు. అవినీతికి సంబంధించిన అంశాన్ని ప్రస్తావిస్తూ అవినీతి, దుష్ప్రవర్తనకు సంబంధించిన ఉదంతాలు వెలుగులోకి వచ్చిన వెంటనే వీటిని దర్యాప్తు చేసేందుకు సుప్రీంకోర్టు తక్షణమే తగిన చర్యలు చేపట్టిందని ఆయన వివరించారు. వ్యవస్థలు ఎంత బలంగా ఉన్నప్పటికీ వృత్తిపరమైన దుష్ప్రవర్తనకు చెందిన ఉదంతాలకు ఆస్కారం ఉంటున్నదని, ఇటువంటివి న్యాయవ్యవస్థలో కూడా చోటుచేసుకోవడం విచారకరమని ఆయన అన్నారు. ఇటువంటి ఘటనలు అనివార్యంగా న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలలో ఉన్న విశ్వాసంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని, మొత్తం వ్యవస్థ సమగ్రతపైన విశ్వాసం క్షీణించే ప్రమాదం ఉందని ఆయన చెప్పారు. అయితే, ప్రజా విశ్వాసాన్ని తిరిగి నిర్మించుకోవడం త్వరితంగా, పారదర్శకంగా తీసుకునే నిర్ణయాలు, చర్యలపైనే ఆధారపడి ఉంటుందని, భారత్‌లో ఇటువంటి ఘటనలు వెలుగుచూసిన వెంటనే సుప్రీంకోర్టు తక్షణం, తగిన చర్యలు తీసుకుంటున్నదని సీజేఐ స్పష్టం చేశారు. ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీ స్థాయిలో కాలిపోయిన నోట్ల గుట్టలు లభించినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సీజేఐ గవాయ్ నుంచి ఈ వ్యాఖ్యలు రావడం గమనార్హం. ఒక రాజకీయ పార్టీ తరఫున న్యాయమూర్తి ఎన్నికల్లో పోటీ చేయడం న్యాయ వ్యవస్థ స్వేచ్ఛ, నిష్పాక్షికతపై ప్రజలలో అనుమానాలు కల్పించేందుకు దారితీయగలదని సీజేఐ చెప్పారు. ఈ కారణంగానే తాను కాని, తన సహచరులు కాని పదవీ విరమణ తర్వాత ఎటువంటి ప్రభుత్వ పదవులు తీసుకోరాదని బహిరంగంగా ప్రతిజ్ఞ చేశామని సీజేఐ గవాయ్ తెలిపారు. న్యాయవ్యవస్థ విశ్వసనీయత పరిరక్షించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

## కొలీజియంతోనే స్వయంప్రతిపత్తి

హైకోర్టులు, సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల నియామకాల కోసం ఏర్పడిన కొలీజియం వ్యవస్థను సీజేఐ గవాయ్ గట్టిగా సమర్థించారు. 1993 వరకు సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తుల నియామకాలలో ప్రభుత్వానిదే తుది నిర్ణయంగా ఉండేదని ఆయన తెలిపారు. ఆ కాలంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియామకంలో రెండుసార్లు సీనియర్ మోస్ట్ న్యాయమూర్తులను పక్కనపెట్టి జూనియర్లను సీజేఐగా ప్రభుత్వం నియమించిందని ఆయన చెప్పారు. ఇది సాంప్రదాయాలకు విరుద్ధంగా జరిగిందని ఆయన తెలిపారు. న్యాయమూర్తుల నియామకంలో ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి నియామకాలలో న్యాయ వ్యవస్థ స్వయం ప్రతిపత్తిని కాపాడేందుకే కొలీజియం వ్యవస్థ ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు. కొలీజియం వ్యవస్థపై విమర్శలు ఉండవచ్చని, అయితే న్యాయ వ్యవస్థ స్వేచ్ఛను పణంగా పెట్టడం వల్ల ఎటుంటి పరిష్కారం లభించదని సీజేఐ తెలిపారు.

# ప్రజా ప్రభుత్వం రెవెన్యూ సదస్సు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించిన ఎమ్మెల్యే

**స్వంత ఇంటి కలను సాకారం చేస్తున్నా ఇందిరమ్మ ప్రభుత్వం**

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 3**

బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల కొత్తపల్లి గ్రామ పంచాయతీలో పెగడపల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి నూతన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను 20 మంది లబ్ధిదారులకు అందజేసిన బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి. అనంతరం భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూ భారతి సదస్సు కార్యక్రమంలో భాగంగా నేడు తాండూర్ మండల్ కొత్తపల్లి గ్రామపంచాయితీ లో పెగడపల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా రెవెన్యూ శాఖ,రైతుల భూ సమస్యలను తీర్చడానికి తీసుకొచ్చిన గొప్ప చట్టం భూ భారతి చట్టం మన్న శాసనసభ్యులు గడ్డం వినోద్ ప్రజా ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనలో భాగంగా రైతుల కోసం గ్రామాలకు తరలివచ్చిన రెవెన్యూ అధికారులు భూభారతి



రెవెన్యూ సదస్సులో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడి గా ఉన్నప్పుడు ధరణి స్థానంలో భూభారతి తీసుకొస్తామని హామీ ఇచ్చాం

**ఇచ్చిన మాట ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి తీసుకొచ్చాం**

గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకొచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతి ని తీసుకొని వచ్చింది అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరి కృష్ణ , ఎమ్మార్వో జోష్ణ ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ మున్సిపల్ డివిజన్ల డిలిమిటేషన్‌పై అనేక డౌట్స్ !

- బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 4)**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డివిజన్ల డిలిమిటేషన్ పై అనేక డౌట్స్ ఉన్నాయని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ లో లోగోడ ఉన్న 60 డివిజన్లను 66 డివిజన్లుగా విభజిస్తూ రూపొందించిన ముసాయిదా పై అనేక సందేహాలు, అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ఇంటి నెంబర్లు , హద్దుల విషయంలో ప్రస్తుతం రూపొందించిన ముసాదాలో ఇంటి నంబర్లు , హద్దులు ఏ ప్రాతిపదికన ఏర్పాటు చేశారో అర్థం కాకుండా గందరగోళంగా ఉందన్నారు. అందుకే మున్సిపల్ అధికారులు రూపొందించిన ముసాయిదా జాబితా పై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. డివిజన్ల విభజన మొదలుకొని, కొన్ని డివిజన్లో అత్యల్పంగా , మరికొన్ని డివిజన్లో అధికంగా ఓటర్లను ఎందుకు చూపెట్టారో వివరించాల్సిన అవసరం ఉందన్నారు . డివిజన్లో విభజన , ఓటర్ల సంఖ్య పై శాస్త్రీయంగా జరిగిందా అనే విషయంపై ప్రజలందరికీ అనుమానాలు ఉన్నాయని , దీన్ని నివృత్తి చేయాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపైనే ఉందన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ప్రత్యేక చొరవ తీసుకొని నగర ప్రజలందరికీ ఉన్న అనుమానాలను నివృత్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# కొక్కిరాల సత్య పాల్ రావు మద్దతుగా దేవాపూర్ లో భారీ బైక్ ర్యాలీ

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 4**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ఓరియంట్ సిమెంట్ కంపెనీ లో జరగబోయే యూనియన్ ఎన్నికల్లో కొక్కిరాల సత్య పాల్ రావు చిట్టిబాబు యూనియన్ కి మద్దతుగా పార్టీల అతీతంగా కార్మికులు, ఆదివాసీ సోదరులు,మరియు తెలంగాణ ఓరియంట్ స్టాఫ్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రిజిస్ట్రేషన్ నంబర్ 0090-005-డీసీల్ %ూణదీ% అధ్యక్షులు కాల్వ సతీష్ రెడ్డి ,మరియు ఓరియంట్ సిమెంట్ కంపెనీ కార్మిక నాయకులు బొల్లు రమణ రెడ్డి గ్రామ పటేల్స్, ఆదివాసీ సంఘాల నాయకులు ముందుగా దేవాపూర్ లోని కొమరం విగ్రహానికి పూలమాలలు సమర్పించి భారీ ఎత్తున బైక్ ర్యాలీ ఓసీసీ కాలనీ, నట్టు పటేల్ గూడెం, అచ్యుత్ రావు గూడెం, పెద్దగూడెం, గొల్లవాడ, రాంపూర్, పిసి రోడ్, మద్దిమడ, గ్రామాల్లో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీ లో కార్మిక సోదరులు మరియు గ్రామ పెద్దలు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి నాతారి స్వామి

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 4**

హైదరాబాద్ ప్రజా ప్రతినిధిగా మంత్రిగా శాసనసభ పతిగా పదవులకే వన్నె తెచ్చిన సౌమ్యుడు వివాదరహితుడిగా అందరికీ సుపరిచితుడిగా మన్ననలు పొంది ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టి శక్తి న్యాయాన్ని నిలిపిన నీతి సమానత్వానికి దారి చూపిన నాయకత్వం తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి జన్మదిన శుభాకాంక్షలుమీరు నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతు ఉన్నత పదవులు చేపట్టాలని ఆ యొక్క భగవంతుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను..నాతరి స్వామి తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్





## బెల్లంపల్లి పట్టణంలో మాదిగ హక్కుల దండోరా పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్నిక చేయడం జరిగింది

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 4**

జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ కార్యనిర్వాహక అధ్యక్షులు చిలుక రాజానర్సు గార్ల ఆదేశానుసారం బెల్లంపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి గా తుంగపెల్లి వెంకటేశ్వర్లు ను ఏకిగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమనికి కుశ్నపెల్లి నారాయణ రాష్ట్ర నాయకుడు గంగారపు రమేష్ రాష్ట్ర ఉప అధ్యక్షులు ఆకునూరి రాజకుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగర్ల శేఖర్ చేరికల ఇంచార్జి సంగే సారయ్య పట్టణగౌరవ అధ్యక్షులు ఎనగందుల శివాజీ పట్టణ అధ్యక్షులు సంపత్ నాతరి బీమయ్య అతకూరి శ్రీనివాస్ రామిళ్ల మధు తదితరులు పాల్గొన్నారు.





## 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ టౌన్ జూన్ 4)**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ లోని రాంనగర్ ఆయుష్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో యోగ వాక్ ను బుధవారం నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు ఆయుష్ ఆసుపత్రుల దగ్గర నుంచి యోగ వాక్ ను అంతర్జాతీయ యోగా దినోత్సవ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ యస్రబ్ సుల్తానా ,డిప్యూటీ నోడల్ అధికారి డాక్టర్ శేఖర్ ప్రారంభించి మార్క్ ఫెడ్ మైదానం వరకు కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం క్రమ పద్ధతిలయోగాసనంలు, ప్రాణాయామం ,ధ్యానం చేయడం వలన శరీరం మానసిక సమతుల్యత పొంది వ్యాధులు రాకుండా నివారించుకోవచ్చు అని వారు చెప్పారు. కరీంనగర్ జిల్లా ఆయుష్ ప్రోగ్రాం అధికారి జి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో 15 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లోని యోగా కేంద్రాల్లో ఇద్దరు స్త్రీ, పురుష యోగా శిక్షకులు అందుబాటులో ఉన్నారన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం యోగా శిక్షకులు ప్రజలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని దాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సదానందం, ఫార్మసిస్టులు మహమ్మద్ మునీర్, విజయేందర్, రాజేశ్వర్, యోగ శిక్షకులు శ్యామల, రాజ మొగిలి, యోగ అభ్యాసకులు రవీందర్, సునీత, రమ తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకకు హాజరై నవ దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 4**

బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలంలోని కొత్త కాలనీకి చెందిన దూరం సంగీత బాలయ్య దంపతుల కుమార్తె వివాహానికి హాజరైన బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య బిఆర్ఎస్ మండల నాయకులు కోలి వేణుమాధవ్ మరియు సర్పంచులు మాజీ ఎంపిటిసిలు యువ నాయకులు పాల్గొన్నారు.

## 10 వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యార్థుల కోసం సన్నద్ధం చేయాలి

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- గురుకులాల పరిసరాలను పూర్తిస్థాయిలో పరిశుభ్రం చేయాలి

**సుల్తానాబాద్, ప్రజాతీర్పు రిపోర్టర్**



జూన్ 10 వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యార్థుల కోసం సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రెసిడెన్షియల్ పాఠశాలల, కేజీబీవి ల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జూన్ 10 తర్వాత రెసిడెన్షియల్ పాఠశాలలకు పిల్లలు వస్తారని, అప్పటి వరకు హాస్టల్స్ విద్యా సంస్థల వద్ద పారిశుధ్య పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షా కాలం లో హాస్టల్స్ వద్ద నీటి నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. హాస్టల్స్ విద్యా సంస్థల్లో రెగ్యులర్ గా అన్ని రూమ్ లలో ఫాగ్గింగ్ జరిగేలా స్థానిక పంచాయతీ కార్యదర్శులు, అధికారులతో సమయం చేసుకుని పని చేయాలని కలెక్టర్ తెలిపారు. హాస్టల్స్ పరిసరాలు పిచ్చి మొక్కలు పూర్తి స్థాయిలో తొలగించాలని , పాములు, తేలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. హాస్టల్స్ బౌండరీ వాల్ వరకు పారిశుధ్య పనులు చేయాలని అన్నారు. సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయాలని అన్నారు . హాస్టల్ కిటికిల మెష్ పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, గోడలకు ఎక్కడైనా వాటర్ లీక్ అవుతుందో పరిశీలించాలని అన్నారు. హాస్టల్స్ సంప్ ట్యాంక్ శుభ్రం చేయాలని అన్నారు. పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్, ఫిల్టర్ లేదా మిషన్ భగీరథ నీరు నాణ్యతతో వస్తుందో లేదో పరిశీలించాలని అన్నారు. మిషన్ భగీరథ ఏఈ ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజిబీవి లలో త్రాగునీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. హాస్టల్స్ లో విద్యార్థులు చేరే ముందు అవసరమైన చర్యలు తీసుకోవాలని, హాస్టల్స్ లో అవసరమైన వసతుల కల్పన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయత లేని డీలిమిటేషన్‌కు అధికారులు బాధ్యత వహించాలి

- ఈ ఎన్నికల్లో బల్దియా పై ఎగిరేది బీఆర్ఎస్ జెండానే
- కాంగ్రెస్ పార్టీ దళితులను చిన్నచూపు చూస్తోంది
- బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్

**( పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ టౌన్ జూన్ 4)**





కరీంనగర్ మున్సిపల్ పరిధిలో డివిజన్ల పునర్విభజన (డీలిమిటేషన్)లో శాస్త్రీయతకు తూట్లు పడ్డాయని, ప్రజలతో పాటు ప్రజా ప్రతినిధులను సైతం అయోమయానికి గురి చేసే విధంగా ముసాయిదా జాబితాను రూపొందించారని బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 60 డివిజన్లను 66గా పెంచే ముసాయిదా శాస్త్రీయత లేకుండా రూపొందించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులు, ఐఏఎస్‌ల వరకు తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారు. ఈ కుట్ర వెనుక ఎవరున్నారో అధికారులు చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్‌ల్లో లేని ఓట్లను కలిపి చూపడం, బౌండరీల నిర్దేశంలో తప్పులపాలవడం, వంద ఫీట్ల రోడ్లు, 60 ఫీట్ల రోడ్లను హద్దులుగా తీసుకోవాల్సిన అవసరం ఉండగా, ఎక్కడా ఫాలో కాకపోవడం వల్ల ప్రజల్లో గందరగోళం నెలకొందని చెప్పారు. మున్సిపల్ అధికారులు రూపొందించిన ముసాయిదా జాబితాలో పారదర్శకత లేకపోయిందని, నగర పటంపై పట్టుండకపోవడం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇంతటి ఘనతగల ఐఏఎస్ అధికారులు, ప్రజాప్రతినిధుల సమీక్ష లేకుండానే గుడ్డిగా ముసాయిదాపై సంతకాలు చేయడమేం అర్థం కావడం లేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ అంశంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ ముసాయిదాలో కొత్తగా చూపిన ఓటర్ల సంఖ్య, ఇంటి నంబర్ల ఆధారంగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఓటర్ల జాబితాల మధ్య భారీ వ్యత్యాసం ఉన్నదని వివరించారు. ఉదాహరణకు 20వ డివిజన్‌లో కేవలం 3000 ఓట్లు ఉండగా, వారు 5000గా చూపించారని, 63వ డివిజన్‌లో 2000 ఓట్లు మాత్రమే ఉన్నా, పెద్ద సంఖ్యలో ఓట్లు ఉన్నట్టు పేర్కొన్నారని ఎత్తి చూపారు. ఇది తూతూ మంత్రంగా నడిపిన ప్రక్రియ. అధికారులు ఈ విధంగా వ్యవహరిస్తే కోర్టును ఆశ్రయించకుండా మాకు మార్గం ఉండదు. తప్పుడు ముసాయిదాపై కలెక్టర్‌ను కలిసి చర్యలు తీసుకోవాలని కోరుతాం. స్పందన లేకపోతే న్యాయ మార్గంలో వెళ్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ పాలనలో కరీంనగర్ అభివృద్ధిలో ముందంజ వేసిందని, 2020 మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ 13 డివిజన్లను గెలిచినా, కాంగ్రెస్ ఖాతా కూడా తెరవలేకపోయిందని గుర్తుచేశారు. ప్రజలు బీఆర్ఎస్ అభివృద్ధికి ఓటు వేస్తారనే నమ్మకం తమకు ఉందని, ఈసారి పార్టీ 45 పైగా సీట్లను గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో బల్దియా పై ఎగిరేది బీఆర్ఎస్ జెండానే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ దళితులను చిన్నచూపు చూస్తోందని, ప్రజల నుంచి దూరమవుతుందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్, సుధాగోని మాధవి కృష్ణ, ఏదుల రాజశేఖర్, నాంపల్లి శ్రీనివాస్, నక్క పద్మ కృష్ణ, సదానంద చారి, బీఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, ఆరె రవి గౌడ్, కొత్త అనిల్, జెల్లోజి శ్రీనివాస్, కర్రె అనిల్, దుడ్డేల ప్రశాంత్, జశ్వంత్, గూడెల్లి రాజకుమార్, జగన్, ఇర్ఫాన్, మేచినేని పవన్, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, మాజీ సర్పంచులు ఊరడి మల్లారెడ్డి, సంపత్ రావు, సత్తినేని శ్రీనివాస్, ఒడ్నాల రాజు, నాగుల కిరణ్, అనుమండ్ల ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్స్ ను సిపి ఆఫీసుకు అటాచ్ చేస్తే సరిపోతుందా?

- బత్తుల మహేందర్ అన్యాయం జరగడం పై దళిత ప్రతినిధులు సమావేశం
- ఎస్సై కానిస్టేబుల్ లపై సస్పెన్షన్ వేటు వేయాలి - దళిత సంఘాల ఐక్యవేదిక డిమాండ్



**తిరునగిరి ఆంజనేయ స్వామి**
**ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్**

ఈ రోజు హుజురాబాద్ పట్టణంలో వివిధ దళిత సంఘాల నాయకులు, న్యాయవాదులు బత్తుల మహేందర్ సంఘటన పై సమావేశం కావడం జరిగింది బత్తుల మహేందర్ పై ఎస్సై భార్గవ్ కానిస్టేబుల్స్ కొట్టిన వీడియోలు బయటికి వస్తే పోలీస్ శాఖ చర్యలు తీసుకున్నట్టు కానిస్టేబుల్స్ ను అటాచ్ చేయడం చాలా బాధాకరం వారిపై సస్పెన్షన్ వేటి వేయకుండా కేసులు నమోదు చేయకుండా బదిలీ చేయడం సరికాదు నిర్మల్ లో ఒక రైతును ఈడ్చిక వెళ్లిన ఏ ఎస్ ఐ 24 గంటలు గడవకముందే ఆ జిల్లా ఎస్పీ సస్పెండ్ చేయడం జరిగింది 20 రోజులు గడిచినా కూడా అనేక ఫిర్యాదులు చేస్తున్న కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మరియు బదిలీ చేసి చర్యలుగా భావిస్తే ఎలా అని ఈ సందర్భంగా అడుగుతున్నాం జిల్లా సిపి గారి పై పూర్తిస్థాయిలో నమ్మకం ఉంది కాబట్టే ఇప్పటివరకు ఎలాంటి ఉద్యమాలు చేయలేదని దళిత సంఘాల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని స్పష్టం చేస్తున్నాం సి పి గారు ఈరోజు ఒక పత్రికా ప్రకటన చేస్తూ విధులకు ఆటంకం కల్పిస్తే మహేందర్ పై కేసు నమోదు చేశామని చెప్పారు కానీ మహేందర్ ను కొడితే ఏ కేసు నమోదు చేశారో చెప్పాలని అడుగుతున్నాము పోలీసులకు చట్టం వర్తించవా ? ఈ సందర్భంగా అడుగుతున్నాం పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికైనా సస్పెన్షన్ చేయాలని లేనియెడల జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాము ఈ సమావేశంలో టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్ సంపత్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజన్ వెంకట్ స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, మరపల్లి శ్రీనివాస్ మాదిగ,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్ మాదిగ, మాజీ బార్ ప్రెసిడెంట్, మాజీ ఏ జి పి అందె వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాది కొత్తూరి రమేష్, టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ జీడి రవితేజ, న్యాయవాది శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## స్లేరోబ్‌తో సులభంగా

అన్నిరంగాల్లో అడుగుపెట్టిన కృత్రిమ మేధ (ఏఐ).. ఇప్పుడు 'ఫ్యాషన్'కూ విస్తరించింది. పేరుతో ఫ్యాషన్ ప్రపంచంలో ఓ సరికొత్త సాంకేతికత వచ్చి చేరింది. ఎవరికి ఎలాంటి ఔట్‌ఫిట్స్ సూటవుతాయో.. ఏ రంగు డ్రెస్సులు నప్పుతాయో ఈ యాప్ ఇట్టే చెప్పేస్తుంది. వార్డ్‌రోబ్ నిర్వహణ మొదలుకొని.. మీకే ప్రత్యేకమైన ఫ్యాషన్‌నూ అందిస్తుంది. ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయడం ఇప్పుడు సాధారణ విషయమే! కానీ, అక్కడ వేల సంఖ్యలో ఉత్పత్తులు దర్శనమిస్తాయి. అందులో ఏది ఎంచుకోవాలో.. మీకు ఏది సూటవుతుందో తెలుసుకోవడానికే గంటలు గంటలు పడుతుంది. కానీ, ఏఐ ఆధారత స్లేరోబ్.. ఆ శ్రమను తగ్గిస్తుంది. ఇందులోని ప్రత్యేక అల్గారిథం.. స్టయిలింగ్ లాజిక్, కలర్ సైన్స్, అప్పియరెన్స్ సైకాలజీ, ఫ్యాషన్ ఇంటెలిజెన్స్.. అన్నిటినీ మేళవించి పనిచేస్తుంది. ఇందులో లాగిన్ అయిన తర్వాత.. మీ ఎత్తు, రంగు మొదలుకొని కొన్ని వివరాలను నమోదుచేస్తే చాలు. వాటిని విశ్లేషించి.. మీ ఔట్‌ఫిట్‌కు సరిపోయే దుస్తులను సిఫారసు చేస్తుంది. కొత్తవాటి విషయంలోనే కాదు.. పాత దుస్తులను కూడా ఎలా ఉపయోగించుకోవాలో చెబుతుంది. ఇందుకోసం మీ వార్డ్‌రోబ్‌లోని దుస్తులు, ఇతర యాక్సెసరీస్‌ను ఫొటోలు తీసి.. ఇందులో అప్‌లోడ్ చేయాలి. వాటిలో దేనికేది జత చేస్తే బాగుంటుందో చూపిస్తుంది. ఒకవేళ మ్యాచింగ్ సరిగ్గా లేకుంటే.. మీరు మళ్లీ షాపింగ్‌కు వెళ్లినప్పుడు పాత వాటికి సరిపోయే వాటిని సూచిస్తుంది.

## రేవంత్ రెడ్డి నిరంకుశ పాలనకు ఇది పరాకాష్ట.....!

- మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన ఫ్లెక్సీలను తొలగించడం హేయమైన చర్య
- మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

**తిరునగిరి ఆంజనేయ స్వామి**
**ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్**



హుజురాబాద్ స్థానిక పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ఆర్థిక శాఖ, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకల ఫ్లెక్సీలను, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించడం సిగ్గుచేటని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండు శాఖలకు మంత్రిగా కొనసాగిన హరీష్ రావు కు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్లెక్సీలు తొలగించడం చాలా విడ్డూరంగా ఉందని, గత రెండు దఫాలు మా పార్టీ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి కార్యక్రమాలు చేసుకునే ఇతర పార్టీ మాజీ మంత్రులకు, మాజీ సిఎంలకు, మా పార్టీ నిరంకుశంగా, కర్కోషకంగా వ్యవహరించలేదని, ప్రతి పార్టీ నాయకుని తగిన గుర్తింపు ఇచ్చామని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడేదో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో పనిచేసిన మంత్రుల జన్మదిన వేడుకలను జరుపుకోవడానికి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, ఆ మంత్రుల యొక్క ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకుంటే రేవంత్ రెడ్డి సర్కార్ తొలగించడం సరైనది కాదని బండ శ్రీనివాస్ తెలిపారు. ఏది ఏమైనా వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని, మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ కొనసాగుతారని, అలాగే మంత్రులుగా హరీష్ రావు, కేటీఆర్ ఉంటారని తెలిపారు. జనం మెచ్చిన నాయకుడు మాజీ మంత్రి హరీష్ రావు అని, ఎప్పుడు ప్రజలకు అండగా తోడుండి, ప్రజా సమస్యలను తీర్చే గొప్ప వ్యక్తి హరీష్ రావు అని, అలాంటి వ్యక్తి పోస్టర్లను చించి వేయడం, తొలగించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైనది కాదని, వచ్చే ఎన్నికల్లో తప్పకుండా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని తెలిపారు.

## రోజంతా పరిమళిద్దాం!

శరీరాన్ని అందంగానే కాదు, సువాసన వెదజల్లేలా ఉంచుకోవడం కొందరికి ఇష్టం. తాజాగా ఉన్న అనుభూతిని ఇచ్చి రోజంతా ఉత్సాహంగా ఉంచేందుకు ఇది సహకరిస్తుంది. అలాగని ఘాటైన అత్తర్లు రాసేస్తే సరిపోతుంది అనుకోవడానికి లేదు. అలాంటివి ఎదుటివారిని ఇబ్బంది పెట్టవచ్చు కూడా. మనకు మన చుట్టుపక్కల వారికి కూడా హాయిగొలిపేలా రోజంతా శరీరం సువాసన వెదజల్లేందుకు నాలుగు సూత్రాలను సూచిస్తున్నారు చర్మ నిపుణులు. పర్‌ఫ్యూమ్ వేసుకునే ముందు సువాసన వెదజల్లే బాడీ లోషన్ లేదా క్రీమ్‌ని శరీరానికి రాయాలి. తర్వాత అరచేతి పైన నాడులుండే చోట, మెడ, చెవుల వెనుక పర్‌ఫ్యూమ్‌ని ఐస్ప్రే చేయడం వల్ల శరీరం నుంచి ఎక్కువసేపు మంచి వాసన వస్తుంటుంది. స్నానం చేసేటప్పుడు చెమట వచ్చే శరీర ప్రాంతాల మీద ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. అలాగే చర్మం మీద మృతకణాలను తొలగించేలా స్క్రబ్ లేదా మాస్క్‌ల లాంటివి వేసుకుంటూ ఉండాలి. చర్మ రంధ్రాలను మూసేయకుండానే, చెమట వాసన రాకుండా చేసే డియోడరెంట్లను ఎంచుకోవాలి. రసాయనాలు తక్కువగా ఉండి, సెన్సిటివ్ చర్మానికి కూడా పనికొచ్చేవాటిని వాడాలి.

# ఈ ఏడాది పాడిపంటలతో వర్ధిల్లనున్న తెలంగాణ రాష్ట్రం

**ఆంజనేయస్వామి ప్రజా తీర్పు ప్రతినిధి హుజురాబాద్**



ఈ సంవత్సరంలో పుష్కలంగా వర్షాలు పడతాయని శాస్త్రం చెబుతున్నదని... పండితులు.. పీఠాధిపతులు సైతం ఇదే విషయాన్ని ప్రస్తావిస్తున్నారని... అందువల్ల ఈ విశ్వావసు నామ సంవత్సరంలో తెలంగాణ ప్రజానీకం సుఖశాంతులతో ప్రశాంతమైన జీవితం గడుపుతారని తాను భావిస్తున్నట్లు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి... యువ నేత వడితల ప్రణవ బాబు ఆకాంక్షించారు. ఏ రాష్ట్రమైనా... ఏ దేశమైనా పాడిపంటలతో సుభిక్షంగా ఉన్నప్పుడే ఆ రాష్ట్రాలు... ఆదేశాలు అన్ని రంగాలలో రాణించడానికి ఆస్కారం ఉంటుందని... ప్రజలు కూడా సుఖ సంతోషాలతో జీవించడానికి ఆస్కారం ఉంటుందని ప్రణవ్ బాబు అభిప్రాయపడ్డారు. హుజురాబాద్ మండల పరిధిలోని వెంకట్రావు పల్లి గ్రామంలో బుధవారం శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయ ధ్వజస్తంభ... శిఖర యంత్ర... విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితునిగా హాజరై స్వామివారి ఆశీస్సులను ప్రణవ్ బాబు అందుకున్నారు. ఆలయ అర్చకులు.. అలాగే ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నేతకు సాదరంగా దేవాలయంలోకి ఆహ్వానించి ఆలయ సాంప్రదాయాల ప్రకారం పూజా కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించి ప్రసాదాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ వెంకట్రావు పల్లి గ్రామం హుజూరాబాద్ మండలంలో చిన్న గ్రామమే అయినప్పటికీ ఈ గ్రామంలో గల శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయం ఎంతో పవిత్రమైనదని... ఈ ఆలయాన్ని సందర్శించిన వారికి అనతికాలంలోనే సమస్యలు తొలగిపోతాయని గుర్తు చేశారు. మండలంలోని ప్రజలతోపాటు హుజూరాబాద్ నియోజకవర్గం లోని భక్తులు సైతం వీలు చూసుకుని ఈ దేవాలయాన్ని దర్శించుకోవడానికి ఆసక్తి చూపాలని... తద్వారా తమకున్న సమస్యలను నివృత్తి చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రణవ్ కోరారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి... గ్రామానికి చెందిన యువకులు మహిళలు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావడం ఆహ్లాదపరిచింది. గ్రామీణ ప్రాంతాలలో ఉండే దేవాలయాలను సంరక్షించుకోవడానికి ప్రజలు చెరువు చూపాలని... గ్రామదేవతల కరుణాకటాక్షాల వల్లనే పల్లె సీమలు ప్రశాంతంగా ఉంటూ దినదినాభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందని ఈ సందర్భంగా ప్రణవ బాబు అభిప్రాయపడ్డారు. అనవసరమైన కార్యక్రమాలకు సమయం వెతించకుండా మహిళలతో పాటు యువతి యువకులు కూడా గ్రామీణ ప్రాంతాలలో దైవత్వానికి ప్రతిరోజు కొంత సమయం కేటాయించినట్లయితే మానసికంగా ప్రతి ఒక్కరు శక్తివంతులుగా తయారు కావడానికి ఆస్కారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



## భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతుతారు

**జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి,,**

**సిద్దిపేట జిల్లా,( జూన్) ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతాయని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి తెలిపారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. నేటి నుండి జూన్ 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు. సదస్సుల్లో పాల్గొన్న ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ హరికిరణ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 6, 7, 8 తేదీలలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో నిర్వహించనున్న తెలంగాణ రైతు మహోత్సవమం,,

**జిల్లా కలెక్టర్ మాను చౌదరి,**

**సిద్దిపేట జిల్లా, (జూన్)ప్రజా తీర్పు ప్రతినిధి,,,**



ఈ నెల 6, 7, 8 తేదీలలో హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో నిర్వహించనున్న తెలంగాణ రైతు మహోత్సవ కార్యక్రమంలో జిల్లాలోని రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని వ్యవసాయ-ఉద్యానవన-పశుసంవర్ధక-మత్స్యశాఖ విభాగాలు మరియు విశ్వ విద్యాలయాలు, వ్యవసాయ అనుబంధ రంగాలలో అదునాతన పద్ధతులు, వ్యవసాయ సులభతరం చేసే యంత్రాలు, పనిముట్లు, సాంకేతిక పరిజ్ఞానంను అందించే 150 ప్రత్యేకమైన స్టాళ్లు ను ప్రదర్శించడం జరుగుతుందని అదేవిధంగా వ్యవసాయ- ఉద్యానవన-పశుసంవర్ధక-మత్స్యశాఖల శాస్త్రవేత్తలతో మరియు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, అవార్డు గ్రహీత రైతులు మరియు అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాల ద్వారా రైతులు ప్రత్యక్షంగా లాభసాటి వ్యవసాయం చేయడంలో మెలకువలను తెలుసుకోవచ్చని అన్నారు. బ్యాంకులు, ఎఫ్పిఓలు, స్టార్టప్ కంపెనీలు, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రవేట్ కంపెనీలకు సంబంధించిన స్టాళ్లలో నూతన సాంకేతికత విధానంలో వ్యవసాయం చేసే పద్ధతులు తెలుసుకునేందుకు జిల్లాలోని రైతాంగం ఈ రైతు మహోత్సవ కార్యక్రమం కిసాన్ మేళాకు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పిలుపునిచ్చారు.



గాంధీ భవన్ లో ఏఐసీసీ సెక్రటరీ,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో రాష్ట్ర పరిశీలికుల రివ్యూ మీటింగ్ కు హాజరైన వైద్యుల అంజన్ కుమార్

( శరత్ రావు - కరీంనగర్, జూన్ 4 )



## నిద్రను మెరుగుపరిచే ఆహార పదార్థాలు

కొన్నిరకాల ఆహార పదార్థాలు ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. మరికొన్ని రోగాలను తగ్గిస్తే.. ఇంకొన్ని మానసిక ఉన్నతికి సాయపడతాయి. అలాగే.. నిద్రను మెరుగుపరిచే ఆహార పదార్థాలు ఉన్నాయి. వాటిని క్రమం తప్పకుండా తీసుకుంటే.. కంటినిండా నిద్రపోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

చమోలీ టీ: ఈ హెర్బల్ టీ.. అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో 'అపిజెనిన్' అనే యాంటి ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది నిద్రలేమికి కారణమయ్యే మెదడులోని కొన్ని గ్రాహకాలను అడ్డుకుంటుంది. తద్వారా నిద్రలేమిని తగ్గిస్తుంది.

కివీ పండ్లు: 'సెరటోనిన్' అనేది మెదడులో ఉండే ఒక రకమైన రసాయనం. ఇది నిద్ర నాణ్యతలో కీలక పాత్ర పోషిస్తుంది. పడుకునే ముందు రెండు కివీ పండ్లు తీసుకుంటే.. సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. కాబట్టి, మంచినిద్ర పడుతుంది.

వాల్‌నట్స్/ బాదం: వీటిలో పుష్కలంగా లభించే మెగ్నీషియం.. కండరాల సడలింపునకు సాయపడుతుంది. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది.

అరటిపండ్లు: పొటాషియం, మెగ్నీషియంతో నిండిన అరటిపండ్లు కూడా నిద్రను ప్రోత్సహిస్తాయి.



# వెండి ధర పరుగో.. పరుగు ఒక్కరోజే రూ.1,900 పెరిగిన రేటు

## రూ.1,02,100 స్థాయికి కిలో విలువ

దేశీయ మార్కెట్‌లో బుధవారం వెండి ధరలు పరుగులు పెట్టాయి. ఈ ఒక్కరోజే ఢిల్లీలో కిలో ధర ఏకంగా రూ.1,900 ఎగిసి రూ.1,02,100కు చేరింది. సాధారణ కొనుగోలుదారులు, పారిశ్రామిక వర్గాల నుంచి డిమాండ్ పెరిగిందని అఖిల భారత సరఫా అసోసియేషన తెలిపింది. కాగా, ఈ ఏడాది మార్చి 19న మునుపెన్నడూ లేనివిధంగా కిలో వెండి ధర ఆల్‌టైమ్ హై రికార్డును నెలకొల్పుతూ రూ.1,03,500 పలికిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజా ధరలు ఇలాగే పెరుగుతూపోతే ఆ రికార్డును అధిగమించడం ఖాయమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**పసిడి ధరలూ..**

బంగారం ధరలూ క్రమేణా పెరుగుతున్నాయి. ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పసిడి 10 గ్రాములు రూ.260 పెరిగి రూ.99,260గా నమోదైంది. ఇక హైదరాబాద్ విషయానికొస్తే.. 24 క్యారెట్ తులం రూ.110 అందుకొని రూ.95,450కి చేరింది. నగలు, ఇతరత్రా ఆభరణాలకు వినియోగించే 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) 10 గ్రాములు రూ.100 పెరిగి రూ.90,900గా ఉన్నది. ఇక గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 9.43 డాలర్లు పుంజుకొని 3,362.6 డాలర్లుగా ట్రేడైంది. దేశీయ మార్కెట్‌లో ఈ ఏడాది ఏప్రిల్ 22న ఆల్‌టైమ్ హైని తాకుతూ తులం 24 క్యారెట్ బంగారం ధర తొలిసారి రూ.1,01,600 పలికిన సంగతి విదితమే.



# కోలుకున్న మార్కెట్లు

వరుసగా మూడు రోజులు నష్టపోయిన దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కోలుకున్నాయి. బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 260.74 పాయింట్లు లేదా 0.32 శాతం పెరిగి 80,998.25 వద్ద స్థిరపడింది. ఇక ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 77.70 పాయింట్లు లేదా 0.32 శాతం అందుకుని 24,620.20 వద్ద నిలిచింది.



# స్టీల్, అల్యూమినియంపై 50 శాతం సుంకాలు.. ఉత్తర్వులపై సంతకాలు చేసిన ట్రంప్

రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ (%ఇశీఖ్రీస ౧తీబఎజూ%) వాణిజ్య యుద్ధానికి తెరతీసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే స్టీల్, అల్యూమినియంపై దిగుమతి సుంకాన్ని (%ర్వవశ్రీ ఖఅౕ ఖ్రీబఎఱఅబఎ౯ఖతీఱటటం%) 25 శాతం నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ఇటీవలే ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులపై ట్రంప్ తాజాగా సంతకాలు చేశారు. టారిఫ్‌లు అమెరికా కాలమానం ప్రకారం.. బుధవారం తెల్లవారుజామున 12:01 గంటల నుంచి అమల్లోకి వచ్చాయి. యూకేతో వాణిజ్య ఒప్పందం అమలులో ఉన్న నేపథ్యంలో వారికి మాత్రం టారిఫ్‌లు 25 శాతంగానే ఉండనున్నాయి. కాగా, స్టీల్, అల్యూమినియంపై దిగుమతి సుంకాన్ని 25 శాతం నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ట్రంప్ గత వారం ప్రకటించిన విషయం తెలిసిందే. స్వదేశీ స్టీల్ పరిశ్రమను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తమ ప్రభుత్వం నిర్ణయం వల్ల స్థానిక స్టీల్ పరిశ్రమకు ఊతం వస్తుందని, జాతీయ సరఫరా పెరుగుతుందని, దీంతో చైనాపై ఆధారపడే సందర్భాలు తగ్గుతాయని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా స్టీల్ పరిశ్రమ అభివృద్ధి కోసం 14 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్లు చెప్పారు. జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే ఆ డీల్‌కు చెందిన తుది నిర్ణయం ఇంకా తీసుకోవాల్సి ఉందన్నారు. స్టీల్ పరిశ్రమలో ఇక నుంచి ఉద్యోగులు తీసివేత ఉండదని, ఔట్ సోర్సింగ్ కూడా ఉండదన్నారు. ప్రతి స్టీల్ పరిశ్రమ కార్మికుడికి 5 వేల డాలర్ల బోనస్ అదనంగా వస్తుందని పెన్సిల్వేనియాలోని పిట్స్‌బర్గ్‌లో జరిగిన ర్యాలీలో ట్రంప్ చెప్పుకొచ్చారు.




# విద్యా రుణాలపై వడ్డీరేటు తగ్గించిన పీఎన్‌బీ

పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ).. విద్యాలక్ష్మి స్కీం కింద విద్యా రుణాలు తీసుకునేవారికి వడ్డీరేటును 20 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు మంగళవారం ప్రకటించింది. విద్యా రుణాలు తీసుకునేవారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బ్యాంక్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశంతో బ్యాంక్ ఈ ప్రత్యేక స్కీంను తీసుకొచ్చింది. దేశవ్యాప్తంగా 860కి పైగా ఉన్నత ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్‌లో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు రుణాలు ఇవ్వనున్నట్లు బ్యాంక్ వర్గాలు వెల్లడించాయి. 7.5 శాతం వార్షిక వడ్డీతో విద్యా రుణాలు మంజూరు చేస్తున్నది.

# 25% లేదా 50% రెపో కట్!

## రేపే ఆర్బీఐ పాలసీ నిర్ణయం

గృహ, వాహన, వ్యక్తిగత తదితర రుణాలపై వడ్డీరేట్లు భారీగా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈసారి ద్రవ్యసమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రెపో రేటుకు 50 బేసిస్ పాయింట్లు కోతపెట్టే వీలుందని తెలుస్తున్నది మరి. బుధవారం ఆర్బీఐ ఈ ఏడాదికిగాను మూడో ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షను ప్రారంభించింది. శుక్రవారం ఇందులో తీసుకున్న నిర్ణయాలు వెల్లడి కానున్నాయి. ఈ క్రమంలోనే ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) 25 బేసిస్ పాయింట్లు లేదా కుదిరితే 50 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చన్న అంచనాలు విస్తృతంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే గత రెండు ద్రవ్యసమీక్షల్లో (ఫిబ్రవరి, ఏప్రిల్) రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల చొప్పున మొత్తం 50 బేసిస్ పాయింట్లు ఆర్బీఐ దించింది. దీంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. కాగా, ఈ ఏడాది జరిగే మరో 3 ద్రవ్యసమీక్షల్లోనూ వడ్డీరేట్ల తగ్గింపులకు చాన్స్ ఉందని ఆర్థిక, బ్యాంకింగ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.




# మనోళ్ల పైసలపైనా పన్ను!




- అమెరికా నుంచి భారత్‌కు వచ్చే రెమిటెన్స్‌లనూ వదలని ట్రంప్
- 3.5 శాతం ఎక్సైజ్ ట్యాక్స్ వేసే దిశగా అడుగులు

ప్రతీకార సుంకాలతో హల్‌చల్ సృష్టించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇక ఇతర పన్నులపై దృష్టిపెట్టారు. మా దేశం మాకే సొంతం అన్న నినాదంతో స్వార్థపూరిత నిర్ణయాలకు దిగుతున్న అగ్రరాజ్యాధినేత.. వలసదారుల కష్టార్జితాన్నీ దోచుకొనేందుకు సిద్ధమయ్యారు. రెమిటెన్స్‌లపై 3.5 శాతం ఎక్సైజ్ ట్యాక్స్‌ను ప్రతిపాదించారు మరి. ఇది అమల్లోకి వస్తే అమెరికాలోని భారతీయులు స్వదేశానికి పంపే ప్రతీ లక్ష రూపాయలపై పన్ను రూపంలో రూ.3,500 నష్టపోవాల్సి వస్తుంది. అమెరికా సంపదను అమెరికన్లుగాక ఇతరులే అనుభవిస్తున్నారని రగిలిపోతున్న ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మరో దెబ్బకొట్టేందుకు రెడీ అయ్యారు. ఇప్పటికే ప్రపంచ దేశాలను ప్రతీకార సుంకాలతో షేక్ చేసిన ఆయన.. వలసదారుల కష్టార్జితాన్నీ వదిలిపెట్టడం లేదు. ఈ క్రమంలోనే రెమిటెన్స్‌లపై 3.5 శాతం ఎక్సైజ్ ట్యాక్స్‌ను ప్రతిపాదించారు. ఇది చట్ట రూపం దాల్చితే ఎన్నారై (ప్రవాస భారతీయులు)లు భారత్‌లోని తమ కుటుంబ సభ్యులకు పంపించే నగదుపై పన్ను భారం పడనున్నది. ఇక్కడకు వచ్చే ప్రతీ లక్ష రూపాయలపై రూ.3,500 ట్యాక్స్‌ను చెల్లించాల్సి ఉంటుంది. అంటే రూ.10 లక్షలకు రూ.35 వేలు, కోటి రూపాయలకు రూ.3.5 లక్షలు నష్టపోవాల్సి వస్తుందన్నమాట.

**ఎన్నారైల్లో ఆందోళన**

అమెరికాలో ఎక్కువగా నివసిస్తున్న ఇతర దేశస్తుల్లో భారతీయులు కూడా ఉన్నారు. నిజానికి అమెరికా సంపద సృష్టిలో వలసదారుల పాత్ర చాలా కీలకం. కానీ దీన్ని మరిచి కక్ష సాధింపు చర్యలకు ట్రంప్ దిగుతుండటం ఇప్పుడు అక్కడి వలసదారుల్లో, ప్రధానంగా ఎన్నారైల్లో ఆందోళన కలిగిస్తున్నది. ఎందుకంటే అమెరికాలో ఉంటున్న భారతీయులు తమ సంపాదనలో ఎక్కువ శాతం భారత్‌లోని తమ కుటుంబాలకే పంపుతూంటారు. దీంతో ట్రంప్ ట్యాక్స్ వీరి కష్టార్జితాన్ని మింగేసేలా తయారవుతున్నది. నిజానికి తొలుత 5 శాతం ట్యాక్స్‌ను ప్రతిపాదించారు. కాగా, ఈ ప్రతిపాదిత ట్యాక్స్.. ఇప్పుడున్న ఆదాయ పన్నుల కంటే భారంగా మారుతున్నది. హెచ్-1బీ, ఎల్-1, ఎఫ్-1 వీసాలపై వచ్చే ఎన్నారైలుసహా గ్రీన్‌కార్డ్ హోల్డర్స్‌నూ అధికంగా ప్రభావితం చేస్తున్నది.

**నిపుణులేమంటున్నారు?**

రెమిటెన్స్‌లపై అమెరికా ప్రతిపాదించిన ఎక్సైజ్ ట్యాక్స్ అమలైతే.. భారత్ అనేక రకాలుగా ప్రభావితం కావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా భారత్‌లోని ఎన్నారైల కుటుంబాలకు అందే నగదు మొత్తాలు తగ్గిపోనున్నాయి. అలాగే వారి కొనుగోలు శక్తి కూడా పడిపోనున్నది. స్థిరాస్థి కొనుగోళ్లు క్షీణిస్తాయని, ఇది నిర్మాణ, దాని అనుబంధ రంగాల వృద్ధిని దెబ్బతీస్తుందని కూడా చెప్తున్నారు. ప్రస్తుతం చాలామంది ఎన్నారైలు తాము పంపించే సొమ్ముతో భారత్‌లో ఇండ్లు, ఫ్లాట్లు, భూములనే కొనేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు మరి. చివరకు ఇది భారత్‌లో పారిశ్రామికోత్పత్తి, వ్యాపార లావాదేవీలు, జీడీపీ వృద్ధిరేటుపైనా ప్రభావం చూపవచ్చని అంటున్నారు. కాగా, భారత్-అమెరికా ద్వంద్వ పన్నుల నిరోధక ఒప్పందానికి (డీటీఏఏ) అమెరికా రెమిటెన్స్ ట్యాక్స్ కొత్త సవాళ్లను తేవచ్చన్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. అయితే ఆదాయ పన్నుకు మాత్రమే డీటీఏఏ వర్తిస్తుందని, ఎక్సైజ్ లేదా లావాదేవీ సుంకాలకు కాదన్న వాదనలూ వినిపిస్తున్నాయి. దీంతో పన్ను పోటు తప్పేలా లేదు. ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాల నుంచి రెమిటెన్స్‌లను ఎక్కువగా అందుకుంటున్న దేశం ఇప్పుడు భారత్. భారత్‌కు ఆయా దేశాల నుంచి వస్తున్న రెమిటెన్స్‌ల్లో అమెరికా వాటానే 30 శాతానికి సమానం. అమెరికాలో ప్రస్తుతం సుమారు 60 లక్షల భారతీయులున్నట్టు అంచనా. ఇది ఆ దేశ జనాభాలో 1.6 శాతానికి సమానం. 2023-24 ఆర్థిక సంవత్సరంలో అమెరికా నుంచి భారత్‌కు దాదాపు 33 బిలియన్ డాలర్ల (రూ.2.80 లక్షల కోట్లు) రెమిటెన్స్‌లు. ప్రపంచ దేశాల్లో అమెరికాలోనే ఎక్కువమంది భారతీయులున్నారు. వీరంతా స్వదేశంలోని కుటుంబ సభ్యులకు తరచూనగదును పంపిస్తున్నవారే. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో విదేశీ ఆదాయంలో రెమిటెన్స్‌లే ప్రధానం. అమెరికా తర్వాత ప్రవాస భారతీయులు ఎక్కువగా ఉన్న టాప్ %-% 5 దేశాల్లో యూఏఈ, మలేషియా, కెనడా, సౌదీ అరేబియాలున్నాయి.



# భారీగా తగ్గిన ఉల్లి ధర.. రోడ్డుపై పారబోసి భోరుమన్న రైతు..!

ఇన్నాళ్లు వినియోగదారులకు కంటతడి పెట్టించిన ఉల్లి, ఇప్పుడు పంట పండించిన రైతులను కన్నీరు పెట్టిస్తోంది. పంట చేతికొచ్చే దశలో మార్కెట్?లో ఒక్కసారిగా ఉల్లి ధర పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నెలల తరబడి కష్టపడి పండించిన పంటకు కనీస ధర లభించకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఇన్నాళ్లు వినియోగదారులకు కంటతడి పెట్టించిన ఉల్లి, ఇప్పుడు పంట పండించిన రైతులను కన్నీరు పెట్టిస్తోంది. పంట చేతికొచ్చే దశలో మార్కెట్?లో ఒక్కసారిగా ఉల్లి ధర పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నెలల తరబడి కష్టపడి పండించిన పంటకు కనీస ధర లభించకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. కర్ణాటకకు చెందిన ఒక రైతు ఉల్లిపాయలకు మార్కెట్లో సరైన ధర రాకపోవడంతో నిరాశకు గురయ్యాడు. తీవ్ర మనోవేదనతో ఉల్లిపాయలను రోడ్డుపై పడేసి అక్కడే పడుకుని నిరసన తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రైతు నిజమైన మూలధనం అతని వ్యవసాయమే. భారతదేశంలో చాలా మంది రైతులు ఇప్పటికీ వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నారు. పెట్టిన పెట్టుబడి దక్కక రైతులు దిగాలు పడుతున్నారు. ఈ క్రమంలోనే కర్ణాటకలోని విజయపుర జిల్లాలో ఇలాంటి బాధాకరమైన దృశ్యం కనిపించింది. అక్కడ ఉల్లిపాయల ధరలు భారీగా తగ్గడంతో గాయపడిన ఒక రైతు రోడ్డుపై పారబోసి భోరుమన్నాడు. మంచి నాణ్యత గల ఉల్లి పంటతో రైతులు బసవనబాగేవాడి మార్కెట్‌కు వచ్చారు. క్వింటాలుకు కనీసం రూ. 800 నుండి రూ.1000 వరకు లభిస్తుందని ఆశించారు. కానీ వేలం ప్రారంభమైనప్పుడు, బిడ్ క్వింటాలుకు రూ. 200 దాటలేదు. ఇంత తక్కువ ధరకు ఉల్లిపాయలు అమ్ముకోలేక రైతులు ఆగ్రహంతో రగిలిపోయారు. అదే మార్కెట్‌కు రోనిహాల్ గ్రామానికి చెందిన ఒక రైతు ఉల్లిపాయలతో వచ్చాడు. కనీస మద్దతు ధర లభించకపోవడంతో నిరసనగా, ఉల్లిపాయలతో నిండిన బస్తాను రోడ్డుపై పారబోసి, కోపంతో ఉల్లిపాయలపై పడుకుని నిరసన తెలిపాడు. అతని నిరసన కేవలం ఆగ్రహాన్ని వ్యక్తపరచడమే కాదు, నిస్సహాయతకు చిత్రం. తన పంటకు ధర లభించనప్పుడు రైతు హృదయం ఎంతగా విరిగిపోతుందో ఆయన చూపించారు.

# మదుపరులూ.. జర భద్రం

- అప్రమత్తం చేసిన మార్కెట్ రెగ్యులేటర్ సెబీ
- తమ పేరుతో మోసాలంటూ హెచ్చరిక

సోషల్ మీడియాపై తమ పేరు, లోగో, అధికారిక పత్రాల (లెటర్ హెడ్)తో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారంటూ మార్కెట్ రెగ్యులేటర్ సెబీ బుధవారం హెచ్చరించింది. వీటిపట్ల అప్రమత్తంగా ఉండాలంటూ మదుపరులకు సూచించింది. కొందరు మోసగాళ్లు సెబీ ఉన్నతాధికారుల పేర్లనూ వాడుకుంటున్నట్టు చెప్పింది. కాబట్టి ఈ తరహా తప్పుడు సమాచారాన్ని ఎవరూ తమ మొబైల్స్, సోషల్ మీడియా వేదికల ద్వారా ఇతరులకు పంపించవద్దని కోరింది. మోసపూరిత సందేశాలకు భయపడి ఎవరికీ నగదును కూడా పంపించవద్దన్నది. చర్యలు తీసుకోకుండా ఉండాలంటే జరిమానాలు చెల్లించాలని కొందరు మదుపరులకు సందేశాలు వస్తున్నాయని, ఈ క్రమంలో సెబీ పేరు, లోగో, లెటర్‌హెడ్‌లను వాడుతున్నారన్న ఫిర్యాదులు బాధితుల నుంచి అందుతున్నాయని మార్కెట్ రెగ్యులేటర్ తెలియజేసింది. దీంతో సెబీ పైవిధంగా ఓ ప్రకటన విడుదల చేసింది. సదరు తప్పుడు వార్తలను ధ్రువీకరించుకొనేందుకు సెబీ అధికారిక వెబ్‌సైట్ (%షషష.ంవbఱ.స్త్రశీఙ.ఱఅ%)ను సందర్శించాలని కూడా ఇన్వెస్టర్లకు సలహా ఇచ్చింది. అమాయక మదుపరులను మోసం చేసేందుకు ఇటీవలికాలంలో




ఆర్బీఐ, సెబీ, ఈడీ ఇతర దర్యాప్తు సంస్థల పేర్లను అక్రమార్కులు అడ్డుపెట్టుకుంటున్నారు. దీంతో ఆయా రెగ్యులేటర్లు మదుపరుల రక్షణార్థం జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



# భారత నెట్‌బాల్ జట్టుకు లితిశ, యశశ్రీ

ఈనెల 5 నుంచి 8వ తేదీ వరకు జరిగే హంకాంగ్ కప్ 2025 టోర్నీలో పోటీపడే భారత నెట్‌బాల్ జట్టుకు తెలంగాణ నుంచి గౌరి లితిశ, యెరువా యశశ్రీ ఎంపికయ్యారు. జాతీయస్థాయిలో నిలకడగా రాణిస్తున్న వీరిద్దరు భారత్ తరఫున బరిలోకి దిగనున్నారు. వీరితో పాటు రాష్ట్ర నెట్‌బాల్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు విక్రమ్‌ఆదిత్యారెడ్డి భారత జట్టుకు కోచ్‌గా వ్యవహరించనున్నాడు. రాష్ట్రం నుంచి ఇద్దరు ప్లేయర్లతో పాటు కోచ్ ఎంపిక కావడం ఇదే తొలిసారి అని అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# తొలి టెస్టుకు అట్కిన్సన్ అనుమానమే!

ఈనెల 20 నుంచి స్వదేశంలో భారత్‌తో జరుగబోయే ఐదు టెస్టుల సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ బౌలర్లు వరుసగా గాయాల బారిన పడుతున్నారు. ఇప్పటికే ఆ జట్టు పేసర్లు మార్క్ వుడ్, ఒలీ స్టోన్ గాయాలతో సతమతమవుతుండగా తాజాగా మరో బౌలర్ గస్ అట్కిన్సన్ కూడా తొడ కండరాల గాయంతో భారత్‌తో తొలి టెస్టులో ఆడేది అనుమానంగానే ఉంది. ఇటీవలే జింబాబ్వేతో జరిగిన ఏకైక టెస్టులో గాయపడ్డ అట్కిన్సన్.. పూర్తిస్థాయిలో కోలుకోవడానికి మరో మూడు వారాల కంటే ఎక్కువ సమయం పట్టే అవకాశమున్నట్టు ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) వర్గాలు తెలిపాయి.




# విజేతలకు సన్మానం

- విధాన సౌధలో సన్మానించిన ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం
- చిన్నస్వామిలో ముగిసిన వేడుకలు

ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఐపీఎల్‌లో తొలి ట్రోఫీ గెలిచిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టుకు బెంగళూరులో అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. తమ కప్పు కలను నెరవేర్చిన ఆటగాళ్లకు బెంగళూరు అభిమానులు ఆత్మీయ స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి మొదలుకుంటే బెంగళూరు నడిబొడ్డున ఉన్న విధాన సౌధ దాకా రజత్ పటీదార్ అండ్ కో.కు బ్రహ్మరథం పట్టారు. బుధవారం మధ్యాహ్నం అహ్మదాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో బెంగళూరుకు చేరుకున్న ఆర్‌సీబీ ఆటగాళ్లను కర్నాటక ప్రభుత్వం విధాన సౌధ వద్ద ఘనంగా సత్కరించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో పాటు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆర్‌సీబీ ఆటగాళ్లను సన్మానించారు. అంతకంటే ముందు శివకుమార్.. తన కారులో ఆర్‌సీబీ జెండా చేతబూని.. విమానాశ్రయానికి వెల్లి మరీ ఆటగాళ్లందరికీ సాదర స్వాగతం పలికారు. విధాన సౌధలో సీఎంతో ప్రత్యేక సమావేశమైన ఆటగాళు ౣ.. కొద్దిసేపు విరామం తర్వాత అక్కడే ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి వచ్చి ప్రభుత్వ సన్మానాన్ని స్వీకరించారు. వేలాది మంది అభిమానుల సమక్షంలో సీఎం, డిప్యూటీ సీఎం ఆర్‌సీబీ క్రికెటర్లకు శాలువాలు కప్పుతూ సంప్రదాయక మైసూర్ తలపాగాలు పెడుతూ మెమొంటోలను అందజేశారు.



## విజయయాత్ర రద్దు

సాయంత్రం 5 గంటలకు విధానసౌధలో కార్యక్రమం ముగియగా ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఆర్‌సీబీ ఆటగాళ్లు విజయయాత్ర చేసుకుంటూ చిన్నస్వామి స్టేడియానికి వెళ్లాల్సి ఉండగా%ౌ% అప్పటికే అక్కడ తొక్కిసలాట జరిగిందన్న వార్తలు బయటకు రావడంతో ఓపెన్ బస్ పెరేడ్‌ను రద్దు చేశారు. ఆటగాళ్లను ప్రత్యేక బస్సులో చిన్నస్వామికి తీసుకొచ్చారు.

## ఇది మీ కోసమే: కోహ్లీ

చిన్నస్వామిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోహ్లీ మాట్లాడుతూ.. "ఇది (ట్రోఫీ) మీ కోసం. ఆర్‌సీబీ విజయాలు, ఓటముల్లో మీరు మాకు అండగా నిలిచారు. ప్రపంచంలో ఏ ఫ్రాంచైజీకి కూడా ఇటువంటి ఫ్యాన్ బేస్ ఉండటం నేనైతే చూడలేదు. మీ అందరికీ కృతజ్ఞతలు' అని ముగించాడు. అతడు మాట్లాడే ముందు చిన్నస్వామి మొత్తం 'కోహ్లీ.. కోహ్లీ..' అంటూ హోరెత్తిపోవడంతో కోహ్లీ కొద్దిసేపు ఆగి 'దయచేసి నన్ను మాట్లాడనివ్వండి' అని అభిమానులను కోరడం విశేషం. కోహ్లీ కంటే ముందు రజత్ మాట్లాడుతూ.. 'ఈ సీజన్ ఆరంభం నుంచి మేం ఏం చేయాలనేదానిపై పూర్తి స్పష్టతతో ఉన్నాం. మీ అందరూ (అభిమానులనుద్దేశిస్తూ) ఈ ట్రోఫీ విజేతలుగా అర్హులు' అని అన్నాడు. తొక్కిసలాట నేపథ్యంలో ఆర్‌సీబీ ఆటగాళ్లు పెద్దగా సంబురాలు లేకుండానే త్వరగా కార్యక్రమాన్ని ముగించి అక్కడ్నుంచి వెళ్లిపోయారు.

# ఏది ఎప్పుడు చేయాలో నాకు తెలుసు..

## అది నా పర్సనల్.. ట్రోలర్స్ ఇచ్చి పడేసిన ముద్దుగుమ్మ

సినిమాలతో ఎంతగా వార్తల్లో ఉంటారో.. వివాదాలతోనూ అదే స్థాయిలో వార్తల్లో కనిపిస్తుంటారు స్టార్ హీరోయిన్ నయనతార. తాజాగా తనపై వస్తున్న విమర్శల విషయంలో సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు ఈ బ్యూటీ. ఇంతకీ నయన్ మీద వస్తున్న విమర్శలేంటి..? ఆ విషయంలో నయన్ రియాక్షన్ ఏంటి..? ఈ స్టోరీలో చూద్దాం. ప్రమోషన్స్ విషయంలో నయనతార మీద చాలా కంప్లయింట్స్ ఉన్నాయి. ఎంత పెద్ద సినిమా అయినా సరే నయన్ మాత్రం ప్రమోషన్స్‌కు రారు. ఇన్నాళ్లు పరిస్థితి అలాగే కంటిన్యూ అయ్యింది. కానీ రీసెంట్ టైమ్స్‌లో నయన్ కాస్త మారారు. అడపాదడపా ప్రమోషన్స్‌లో కనిపిస్తున్నారు. తాజాగా మెగా 157లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నయన్, ఆ సినిమా షూటింగ్ స్టార్ట్ చేయడానికి ముందే ఓ ప్రమోషన్ వీడియో చేశారు. అక్కడే వచ్చింది అసలు చిక్కు. తమిళ సినిమాల ప్రమోషన్స్‌లో పాల్గొనకుండా.. తెలుగు సినిమాకు ముందు నుంచే ప్రమోషన్స్ చేయటం మీద తమిళ జనాలు సీరియస్ అయ్యారు. నయన్‌ను టార్గెట్ చేస్తూ ట్రోల్స్ మొదలు పెట్టారు. ఈ ట్రోల్స్ మీద సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు నయన్. 'అనవసర విషయాలకి టైమ్ వేస్ట్ చేసుకోవడం నాకు ఇష్టం ఉండదు. నా వీలును బట్టి నిర్మాతలకు సహకరిస్తూనే ఉంటా. ప్రమోషన్లకి వెళ్లాలా?.. వద్దా.. అన్నది నా పర్సనల్ విషయం. దీంట్లో ఒకరికి సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు' అన్నారు. మరి నయన్ చేసిన ఈ కామెంట్స్‌తో ట్రోల్స్‌కు చెక్ పడుతుందా..? లేక వివాదం మరింత ముదురుతుందా చూడాలి.







ఎల్లో డ్రస్‌లో ఎల్లోరా శిల్పంలా మెరిసిన మీనాక్షి చౌదరి.



# లేట్ అయినా లేటెస్ట్‌గా వస్తా అంటున్న ప్రభాస్..

లేట్ అయినా లేటెస్ట్‌గా వస్తా అంటున్నారు ప్రభాస్. డార్లింగ్ కాంపౌండ్ నుంచి మోస్ట్ అవెయిటెడ్ అప్‌డేట్ వచ్చింది. ది రాజాసాబ్ రిలీజ్ విషయంలో క్లారిటీ ఇచ్చారు మేకర్స్. అంతేకాదు బిగ్ టార్గెట్‌తో బరిలో దిగుతున్న బాహుబలి... సెంటిమెంట్స్‌ను కూడా ఫాలో అవుతున్నారు. ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ ది రాజాసాబ్. చాలా కాలం తరువాత ప్రభాస్ చేస్తున్న కామెడీ మూవీ కావటం. ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ ది రాజాసాబ్. చాలా కాలం తరువాత ప్రభాస్ చేస్తున్న కామెడీ మూవీ కావటం, అది కూడా హారర్ కామెడీ కావటంతో ఈ ప్రాజెక్ట్ మీద భారీ అంచనాలు ఉన్నాయి. అందుకే ఈ మూవీ రిలీజ్ కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు డార్లింగ్ ఫ్యాన్స్. ఇప్పటికే చాలా సార్లు వాయిదా పడిన ది రాజాసాబ్ రిలీజ్ డేట్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. డిసెంబర్ 5న ఈ సినిమా ఆడియన్స్ ముందుకు రానుందని ఎనౌన్స్ చేసింది. అయితే ఈ డేట్ విషయంలోనూ చర్చ జరుగుతోంది.లాస్ట్ ఇయర్ డిసెంబర్ 5న ఇండియన్ సినిమా రికార్డులు తిరగరాసిన పుష్ప 2 రిలీజ్ అయ్యింది. పుష్ప 2 రిలీజ్ అయ్యే వరకు డిసెంబర్ ఫస్ట్ వీక్ మీద పెద్దగా బజ్ ఉండేది కాదు. హాలీడే సీజన్ కాకపోవటంతో ఆ డేట్స్‌ను ఎవరూ పెద్దగా పట్టించుకునే వారు కాదు. కానీ పుష్ప 2 రిలీజ్ తరువాత అన్ని లెక్కలు మారిపోయాయి. ది రాజాసాబ్ కూడా డిసెంబర్ 5న రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించటంతో ఫ్యాన్స్ పండుగ చేసుకుంటున్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020